తెనుఁగు

ఋగ్వేద సంహిత

(సంస్కృతానువాదము తెనుగు అనువాదమును గలవు)



చర్ల గణపతిశాస్త్రి

వేదిక

మన దేశమునకు పూర్వము ఆర్యావర్తము బ్రహ్మావర్తము అను పేర్లు వాడబడినవి. ఆర్యులనగా పూజ్యులని యర్థము. బ్రహ్మమనగా సృష్టికి ఆదికారణమైన పరబ్రహ్మము. పేదవఋషభుని పుత్రుడు భరతుడు పరిపాలించుటచే భరత వర్షమని వ్యవహారము కలిగెనని భాగవతము చెప్పుచున్నది రాముని తమ్ముడు భరతుడు. దుష్యంతుని కొడుకు కూడ భరతుడె. వేదములలో భరత అను పదము వచ్చినది, మన భరత వర్షములో వాఙ్మయము అంతటిలోను వేద వాఙ్మయమే సనాతనమైనది. దానిని అపౌరుషేయమందురు. ప్రత్యేకముగ ఏ పురుషుని నుండియు అదిరాకపోవుటచే దానిని అపౌరుషేయమన్నారు. "అనాదినిధనా నిత్యావాగుత్సృష్టా స్వయంభువా" అని భారతము చెప్పుచున్నది. ఆదియు అంతము లేని నిత్యమైన వాక్కు స్వయంభూ బ్రహ్మచే పైకి వెల్లడి చేయబడినది. ఆదే వేదమయీ దివ్యా తతః సర్వాః ప్రకృత్తయః మొదట వేదమయమైనలోక ప్రవృత్తులు ప్రవర్తించినవి. "సర్వపుంసామధ్యయనమధ్యయనాంతర పూర్వకం, సర్వే యథైవ గురుణా అధీతం తథైవ జగాంసిరే, నపునః స్వాతంత్ర్యేణ కశ్చిదపి ప్రథమోఽధ్యేతా వేదానామస్తి యదపి కర్తాస్యాత్ తస్మాదపౌరుషేయః"

పూర్వ మీమాంసావ్యాఖ్య

సమస్త పురుషులు ఇతరుల అధ్యయనము టట్టి అధ్యయనము చేసిరి. గురువు ఎట్లు చెప్పెనో అట్లే యందఱునుదాని చదివిరి. స్వతంత్రముగా మొదట వేదములను అధ్యయనము చేసిన కర్తయున్నవాడెవడును లేడు అందువల్ల ఆ వేదములను అపౌరుషేయములనియన్నారు అని పూర్వమీమాంసావ్యాఖ్య

యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై
ఎవరు పూర్వము బ్రహ్మను గూర్చెనో ఏ బ్రహ్మ వేదములను పంపెనో అతనికి నమస్కారము.

"ఏవంవా అరేఅస్యమహతో భూతస్య నిశ్శ్వసిత
మే తత్ యదృగ్వేదో యజుర్వేదః
సామవేదో ఽథర్వాంగిరసః" శత. పథ 4-6-5

ఓసి! మైత్రేయి! ఈఋగ్వేదము యజుర్వేదము సామ వేదము అథర్వాంగిరవము ఈ మహాభూతము (పరమాత్మ) యొక్క నిశ్వాసము. అని బ్రాహ్మణము.

తేభ్య స్తప్తేభ్య స్త్రయోవేదా అజాయంత అగ్నే
ర్ఋగ్వేదోవాయోర్యజుర్వేదః సూర్యాత్సామవేదః

(శతప. కాం. 16-6-5)

ధ్యానించ బడిన వానినుండి మూడు వేదములు బయలుదేరినవి. అగ్నిదేవత నుండి ఋగ్వేదము, వాయుదేవతనుండి యుజుర్వేదము, సూర్యభగవానుని నుండి సామ వేదము వచ్చినవి.

కఠాదిపురుషచరణైః పరంపరయా అధీయ మానా కఠశాఖా ఇతి అభిధీయతే, కఠ, మొదలగు పూజ్య పురుషులచే ఎక్కువగ పరమశ్రద్ధతో చదువ బడుచున్నది. కాన కఠాది శాఖలని చెప్పబడినవి. ఇట్లే అన్ని చోట్లను. కాన ఇవి అపౌరుషేయములె అని తెలియవలెను.

"తస్మాద్యజ్ఞాత్సర్వహుతః ఋచః సామాని జజ్ఞిరే ఛందాంసి జజ్ఞిరే తస్మాద్యజుస్తస్మాదజాయత" (యజు. 31.7) ఆ యజ్ఞమున అందఱు దేవతలును (హుతః) అహ్వానించు ఋక్కులు సామలు బయలుదేఱినవి అని.

అవి ధ్యానస్థితిలో మహర్షులు దర్శించిరి, గాన మహర్షులు ద్రష్టలేగాని కర్తలుగారు.

ఆ వేదవాక్కు ఋక్-స్తుతిరూపము గను యజుస్ = పూజారూపము గాను సామ సమముగా గానరూపముగాను ఉండుటచే అవి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదములని మూడు విధములుగ చెప్పబడినవి. అథర్వాంగిరసమని పిలువబడు భాగము లు స్తుతి, పూజా, గాన, రూపములుగా ఉన్నవి, గాన అవి పై మూడింటిలోలె అంతర్భవించును. అథర్వాఋషులు దర్శించుటచే అథర్వాంగిరసమని పేరు కలిగినది.

ఋచస్తుతౌ ఋచ్ అను ధాతువునకు స్తుతి అర్థము గాన ఋక్కులు అనఁ గా స్తుతులని స్తోత్రములని భావము. అట్లే యజుస్సు అనునది,

యజ్ఞపూజాయాం యజ్ అను ధాతువు పూజించుట అర్చించుట అను అర్థము కలది కాన అగ్న్యాది దేవతలను యర్చించుటయే యజస్సు. అర్చించ బడునది యనగా యజ్ఞము యాగము ఇష్టి అనిభావము.

ఫమముగా గానము చేయబడినవి సామలు అని. అవి గలది సామ గానము. ఔషధములు మంత్రములు రోగాది నాశములను గూర్చు భాగము అథర్వవేదములో గలదు. తత్త్వమునకు అవి మూడు అన్నను పై పైరూప ములను బట్టి నాలుగు అన్నను విరోధము లేదు.

ఈ వేదములు ఎందుకు దర్శించ బడినవి అనుదానికి సమాధానముగా.
"స్తుత్యర్థమిహ దేవానాం వేదః సృష్టః స్వయంభువా" అని

(మహాభారతము)

ఐహిక పారలౌకిక సుఖములను శుభములను గలిగించువారు దేవులు ఆ దేవులు దివ్య మానస నేత్రమునకే గాని బాహ్యచక్షువులకు గనిపింపరు. వారి శక్తిని బట్టి వారు చేయు పనులను బట్టియు వారిని మనము గుర్తింప వలయును. వారు అగ్ని, సోముడు, వరుణుడు, భూమి అశ్వినీదేవతలు మొదలగువారు. తేజము, జ్ఞానము, ఆనందము, జీవనము, ఆహారము మొదలగునవి యిచ్చువారు గాన వారు దేవులె. వారిని స్తుతించుటకు స్తుతుల ద్వారా మన కృతజ్ఞతలు తెలుపుటకై, స్వయంభువు సృజించి వారి ద్వారా మనము సుఖించి ఆనందింప దెలిపెను. మనమును స్తుతించి అర్చించి గుణగానము చేసి సుఖించి ఆనందించి కృతజ్ఞత చూపవలసినవిధి మానవుల యందు కలదు. అట్లు కృతజ్ఞత చూపని జీవి కృతఘ్నుడే. పేరును బట్టియు వానిలోని విషయములను బట్టియు, ఋగ్వేదమును స్తుతి వేదమను యు, యజుర్వేదమును యజ్ఞ (అర్చిత)వేదమనియు, సామవేదమును గాన వేదమనియు, అథర్వవేదము మంత్రౌషధ వేదమనియు మనము పిలువ వచ్చును, ఋక్కులు, యజుసులు, సామలకు సాధారణమైన నామము మంత్రములన్నది. "మననాత్ త్రాయతే యస్మాత్" మననము చేయుట వలన వానిని వాని యర్థములను మననము చేయుటవల్ల ఉపాసించు టవల్ల రక్షించునవి మంత్రములన్ని వ్యుత్పత్తి కలిగినది.వాని రక్షణము గూడ మనకు గలుగు శుభాశుభ కర్మలను బట్టి తెలియునది. ఒకప్పుడు

కష్టము కలుగుట గూడ మన శుభమునకే యగునని గ్రహించవలెను. తల్లి దండ్రులు తమ సంతానమును బాగు చేయుటకే శిక్షింతురు. అట్లే మనకు గలుగు కష్టరూప శిక్షలు గూడ మన మంచికే. వానిని ఛందస్సు అనియు పిలుతురు. "ఛందాంసి ఛాదనాత్" ఉత్తమ స్తోత్రాది భాగములను వాగ్రూపముగా గప్పునది గనుక ఛందస్సు అని యాస్కముని నిరుక్తములో చెప్పెను.

మంత్రోగ్నేహి అధ్యాత్మాధిదైవతాధి మంత్రాలో మన్యంతే తన్మంత్రత్వం "మంత్రముల వల్లనే అధ్యాత్మ అధిదైవత అధియజ్ఞముల భాగములను మననము చేయు నుపాసకులు చేయుచున్నారుగాన వానికి మంత్రత్వము సిద్ధించుచున్నది. యత్కామ ఋషిర్యస్యాం దేవతాయామర్థపతిత్వమిచ్ఛన్ స్తౌతి యద్యుక్తే తద్దైవతః సమంత్రోభవతి" ఏకోరికనుగోరు ఋషి ఏ దేవతను ప్రయోజనము గోరి దీనిచే స్తుతియించునో ఆ మంత్రము ఆ దేవతకు సంబంధించినది. (యాస్కుడు).

"ఋషయః సాక్షాత్కృత ధర్మాణోపదేశేభ్యః ధర్మానుపదేశ ద్వారా అబోధయన్" ధర్మములను సాక్షాత్కారము చేసికొన్న ఋషులతక్కువ వారికి, ధర్మములను సరిగా సాక్షాత్కరింపజేసికొనని వారికి, అధర్మములను తెలిసికొనని వారికి ఉపదేశములద్వారా మంత్రములను ప్రవాదించిరి ఋగ్వేద మంత్రములచే ఇంద్రాది దేవతలను స్తుతించుచు వారిని పిలుచు వానిని హోత అని, యజుర్వేద మంత్రములచే ఇంద్రాది దేవతలను యాగాదులలో నర్చించు వానిని అధ్వర్యుడు అని, మంత్రములను తగుచోట సమముగా పైకి గానము చేయు వానిని ఉద్గాత యనియు, యజ్ఞాది కార్యములలో సాంసారిక కష్టములను మంత్రౌషధములద్వారా పోగొట్టుటకై తెలుపువానిని బ్రహ్మయనియు అందురు. అథర్వనిధియైన ఋష్యశృంగుని చే పుత్రకామేష్టిని దశరథుడు చేయించెనని రామాయణములో వాల్మీకి వర్ణించెను. దానిని అనుసరించి కాళిదాసు దిలీపుడు అథర్వనిధియైన వసిష్ఠుని, దగ్గిరకు సంతానాప్తికై వచ్చెనని రఘువంశములో వర్ణించెను. అగ్ని దేవతలకు ముఖము. దేవతలను పిలుచు దూత అగ్నిద్వారా హోమాదులద్వారా ఆదేవుల యనుగ్రహము మనము పొందవలెను. సర్వగ్రాహక నియంత పరమాత్మ యొకడే యుండును ఆ నియంత ప్రతినిధులైన యంతలుగా అనేకులుగా

ఉందురు. "ఇంద్రం మిత్రం వరుణమగ్ని మాహురథో దివ్యః సువర్ణాగ రుత్మాన్ ఏకం సద్విప్రాబహుధావదంతి అగ్నిం మిత్రం యమంమాత రిశ్వానమాహుః" ఆయొక్కదానిని అగ్నిఅని యాస్కుడుచెప్పెను. త్రిస ఏవదేవతాఇతి నైరుక్తాః అగ్నిః పృథివీ స్థానో వాయుర్వా ఇంద్రోవా అంత రిక్షస్థానః సూర్యఅని నిరుక్తకారులు అందురు. అందు అగ్నికి భూమిస్థానము, వాయువునకుగాని వర్షాధిదేవతయైన యింద్రునకుఁగాని భూమిపైనున్న భాగము స్థానము, సూర్యునికి దివము ఆకాశము స్థానము అని అందురు. వీరు అధిదేవతలు. వీరు పురుషులవలెనుందురు. "ప్రజాపతిర్హి త్రీన్ మహిమ్నోఅసృజత అగ్నిం వాయుంసూర్యం" ప్రజాపతి, అగ్ని, వాయువు, సూర్యుడు అను మూడు మహిమలను సృజించెను. అని శ్రుతి. "ఏకస్యాత్మ నోఽన్యేదేవాః ప్రత్యంగాని భవంతి" (నిరుక్త-దై-7) ఒకే ఆత్మ చేయు షనులనుబట్టి వారిపేర్లు వేరుగా నున్నవి. పరమాత్మకు దేవులు అంగము లవుదురు అని. మరియు ఆదేవులు పురుషులకు ఉండు అంగములతోనే స్తుతింపబడుదురు జీవులకు వలెనే వారికి అంగము లున్నట్లు స్తుతింపబడు దురు "తాసాం మహాభాగ్యా దేకస్యా అపి బహూని నామధేయాని భవంతి అపి కర్మ పృథక్త్వాత్." అథాపి పౌరుష విధికైరంగైః స్తూయంతే. ఇంద్రా గ్నివరుణాశ్విన్యాది దేవతలను గురించిన మంత్రములను విశ్వామిత్రుని పుత్రుడు మధుచ్ఛందుఁడు మొదలగు చాలమంది ఋషులు గోదాఘోష మొదలుగ బ్రహ్మవాదినులును దర్శించిరి. ఈ ఋఙ్మంత్రములలో పరోక్షకృత ములు ప్రత్యక్ష కృతములు ఆధ్యాత్మికములని మూడు విధములుగా నున్న వని యాస్కుడు. అందులో పరోక్షకృత ఋక్కులు అగ్ని విభక్తులచేత ప్రథమ పురుషముచేత జెప్పఁబడియుండును. "ఇంద్రోదివ ఇంద్రఈశే పృథివ్యాః ఇంద్రుడు దివమునకు. మరియు, పృథివికిని ఈశుడు ప్రత్య క్షకృత ఋక్కులు మధ్యపురుష క్రియచే చెప్పబడును. "త్వమింద్ర బలాదధి" ఇంద్రా నీవు బలము వల్ల అధికుఁడవు మొ. ఆధ్యాత్మిక ఋక్కులు ఉత్తమ పురుష క్రియలో నుండును "అహం భువం వసునః అహం ధనాని సంజన యామి. "నేను (యోదేవోఽగ్నౌ యోప్సు ఓషధీషు దేవాయతస్మైనమః మన భావనలో దేవుడు ఉండును.) "భావేతు విద్యతే దేవో నపా షాణే నమృణ్మయే తస్మా ద్భావహీనానాం నఫలం నక్రియా" మనుజుని భావనలో ఆ యా సర్వవ్యాప్తుడైన దేవుడు గలడు. కేవల విగ్రహాదులందు

లేదు. ఆ విగ్రహాదులందు దేవతారూపములను భావన చేయవలెను. అపుడు ఆ విగ్రహము లందలి భావనచే దేవుడు ప్రసన్నుడై మన అభీష్టములు మన కర్మల ననుసరించి ఇచ్చును. అగ్న్యాదులును అట్టివారె.

నేను ధనమునకు ప్రభువును. నేను ధనములను బాగుగా జనింపజేయుదును. మొ. వీని వివరములు స్వరములు సంహితా జటాది పాఠములు వైదిక వ్యాకరణ విశేషములు నిరుక్త నిఘంట్వాది విషయములు విస్తరించి నా వేదవిజ్ఞానములో తెలుప బడినవి.

ఋగ్వేదము (దేవతాస్తుతివేదము) పది మండలములుగా విభజింపబడి యున్నది.

మొదటి మండలములోని మంత్రములను మధుచ్ఛందుడు మొదలగు వారు శతార్చులను దర్శించిరి, ఇందు. 2006 మంత్రములు గలవు. అంగిరసునకు శౌనహోత్రుడు పుట్టి భార్గవుడు శౌనకుడయ్యెను. అతడే గృత్సమదుడు మూడవ మండలమును దర్శించెను. ఇందు మంత్రములు 429 గలవు. గాధి కొడుకు విశ్వామిత్రుడును మూడవ మండలము దర్శించెను. అందుగల మంత్రములు 617. వామదేవుడైన గౌతముడు నాలుగవ మండలమును దర్శించెను. అందుగల మంత్రములు 589. అత్రి అయిదవ మండలమును దర్శించెను. అందుగల మంత్రములు 727. బార్హస్పత్యుడగు భరద్వాజుడు ఆరవ మండలమును దర్శించెను. అందుగల మంత్రములు 765. వశిష్ఠుడు ఏడవ మండలము దర్శించెను. అందుగల మంత్రములు 841. కణ్వుడు ఎనిమిదవ మండలమును దర్శించెను అందుగల మంత్రములు 1716. తొమ్మిదవది పావమానము, సౌమ్యమును అనేక ఋషులు దర్శించిరి అందుగల మంత్రములు 1754. మొత్తము 10,586 మంత్రములు గలవు, అగ్నిని, సోమని, వర్ణించిన మంత్రములు ఎక్కువగా గలవు. స్తోత్రభాగములు ఎక్కువగా గలిగి యున్నవి. ఇందు ముఖ్యముగా ఇంద్రాది దేవతలను ఆహ్వానించుట, వారికి సోమరసాదులను అర్ఘ్యపాద్యాదులను సమర్పించుట, వారినుండి తాము కోరికలను గోరుట మొదలగు విషయములు వర్ణింప బడినవి. ప్రతి మంత్రములకు స్వరితోదాత్తాను దాత్త స్వరములు గలవు. వానిని దర్శించిన

ఋషిపేరు, దేవతలపేర్లు ఛందస్సుల్ పేర్లు చెప్పబడినవి. ఇవి చెప్పకుండ మంత్రములు పలుకరాదు. దీనిని గురించి యిట్లు చెప్పబడినది.

"యోహవా అవిదితార్షేయచ్ఛందో దైవతం
బ్రాహ్మణ మంత్రేణ యాజయతి అధ్యాపయతివా
స్థాణుం వార్ఛతి గర్తంవాపద్యతే పాపియాన్ భవతి"

ఎవడు మంత్రద్రష్టయైన ఋషిపేర్లు ఛందస్సు పేర్లు దేవతపేరు తెలియకుండ చెప్పకుండ బ్రాహ్మమంత్రముచే యజ్ఞము చేయించునో వాడు మొద్దు అగును, గోతిలోపడును, పాపియగును, అని చెప్పబడినది.

ఒక రాజు చేయించు యజ్ఞమునకు వెళ్ళి యుషస్తియను వేదవేత్త అక్కడ యజ్ఞము చేయించు ఋత్విక్కులతో ప్రస్తోతతో ఇట్లనెను. "స హప్రస్తోతారమువాచ ప్రతస్తోతర్యా దేవతాప్రస్తావమన్వాయత్తా తాంచేదవిద్వాన్ ప్రస్తోష్యసి మూర్ధాతే వివతిష్యతి' ఓ ప్రస్తోతా! ఏ దేవతను ప్రస్తావమును పొందినదో ఆ దేవతను తెలియనివాడవై స్తోత్రమును చేయుదువేని నీతల పగిలిపోవును" (ఛాందో 1అ-10ఖం-8మం) అని ఛాందోగ్యోపనిషత్తు ఉద్ఘోషించుచున్నది. ఈవిధముగా మంత్రద్రష్టలైన ఋషులకు ఋషిచేత స్తుతుండైన దేవునికి, ఆ ఛందస్సుకు ప్రాధాన్యము ఈయబడినది. స్వరము సరిగా ఉచ్చరింపకపోయినచో 'వృత్రశత్రో వర్ధస్వ' అనుచోట ఇంద్రుని శమింపఁ జేయువాడవై వర్ధిల్లుము అను నర్థమిచ్చు తత్పురుష సమాసమునకు విహితమైన అంత్యోదాత్తస్వరము పలుకక ఇంద్రుడు శమింపజేయు నటువంటివాడవుగా వర్ధిల్లుము అను అర్థమిచ్చు బహువ్రీహికి విహితమైన ఆద్యుదాత్తము పలుకుటచే వృత్రునికి హాని కలిగెను. అందుచే స్వరాపరాధము చేయరాదు. స్వరము తెలిసికొని పలుకవలయును. ఇట్లే అర్థము తెలియక మంత్రము పఠించినచో వాడు స్థాణువు 'స్థాణురయం భారహారః కిలాభూదధీత్య యోనవిజానాత్యర్థం' అని యాస్కుడనెను. భరః చందన భారవాహి' అర్థము తెలియక పఠించువాడు మంచిగంధపు చెక్కనుమోయు గాడిద యనియును చెప్పి అర్థమునకు ప్రాశస్త్యము తెలుపబడెను. ఇక వేదములోని మంత్రములు చాల స్తుతిపరములు. యజ్ఞవిధిపరములు. సృష్టికి

సంబంధించి చాలగలవు. అధ్యయనము అధ్యాపనము యజన యాజనములు ద్విజులకు విహితము. వర్ణాశ్రమాది ధర్మములు వేదము ననుసరించి వానిని స్మరించి స్మృతులు చెప్పినవి. కనుకనే,

"దేశధర్మ జాతిధర్మ కులధర్మాన్ శ్రుత్యభావా దబ్రవీన్మనుః"
(వసిష్ఠస్మృతి. 1–16)

దేశధర్మములు జాతిధర్మములు కుల ధర్మములను గూర్చి శ్రుతులలో లేక పోవుటచే మనువు చెప్పెనని వశిష్ఠుడుస్మృతిలో ఘోషించెను. ఆ మనువును బట్టి, వశిష్ఠ, ఆపస్తంభ, గౌతమ, యాజ్ఞవల్క్య, పరాశరాదులు ధర్మములను వేరువేరుగా ప్రవచించిరి. "ఇతిహాస పురాణాభ్యాం వేదార్థ ముపబృంహయేత్" వేదములోని యర్థమును భారతాదీతి హాసములచేత బ్రహ్మాండాది పురాణము లచేతను వివరింపవలెను, అనుసూక్తి ఈ విషయమునే తెలుపుచున్నది. కను కనే "భారతం పంచమో వేదః అనుసూక్తి బయలు దేరినది.

వేదభాగములు సంహితలు, బ్రాహ్మణములు, ఆరణ్యకములు, ఉపని షత్తులు అని విభజింప బడినవి. వీనిని వేనికవి విభజించిన మహర్షి వేదవ్యా సుడు. వేదములను వ్యాసము విభాగము చేసిన వాడు కనుకనే ఆ పేరువచ్చె ను. బ్రాహ్మణములలో కర్మలు ధర్మములు యజ్ఞవిధులు చెప్పబడినవి. ఆరణ్యకములలో ఉపాసనలు వేదాంత విషయములు చెప్పబడినవి. ఉపని షత్తులు ఆత్మ విషయములను, మానవుని గమ్యస్థానమును, ఉపాసనములు మొదలగు వానిని జెప్పినవి.

–: ఋగ్వేదములోని కథావిషయములు :–

ఋగ్వేదము పది మండలములుగా విభజింపబడినది. అందు మొదటి మండలములో 13వ సూక్తములో

"ఇళా సరస్వతీ మహీతిస్రో దేవీర్మయోభువః
బర్హిః సీదంత్వసిధః (1 మం–13 సూ–9 మంత్రము)

ఇళ సరస్వతి మహి అను ముగ్గురు దేవతలు సుఖము గలిగించుచు యజ్ఞము ను చేయింతురు గాక అని వర్ణింపబడెను. శునశ్శేపుడు = (సుఖమైన కాంతి గలవాడు) అజీగర్తుని కొడుకును గూర్చి 1 మం.-24 సూ13 మంత్రములో గలదు. అతడు తన్ను రక్షింపమని వేడుకొనెను. ఇది రామాయణములో విశ్వామిత్రుని చరిత్రలో వర్ణింప బడెను.

శునశ్శేపో హ్యాహ్వత్‌గృభీతః సో అస్మాన్
వరుణో ముమోక్తు, (1మం-24సూ-12మంత్రం)

ఇది ఋగ్వేదము లోనిది శునశ్శేపుడు భయపడి "నన్ను వరుణుడు విడిపించు గాక" అని ప్రార్థించెను.

అంగిరసుడు ఇంద్రునితో సమమైన పుత్రునిగోరి ధ్యానించెను. అపుడు సవుడైన యింద్రుడు అంగిరసునికి పుత్రుడుగ పుట్టినట్లు తెలుపుచు 1మం-51వ సూక్తములో వర్ణింపబడెను. 164 సూక్తములో జ్ఞాన మోక్షాదిక ప్రశంస గలదు. మ-165 సూక్తములో ఇంద్రమరుత్తుల సంవాదము గలదు. ఇంద్రుడు చేసిన శత్రు సంహారములను మరుత్తులు ప్రశంసించుటయు దానిని "మీరు నాకు గూర్చిన బలమే అది అని గలదు, అగస్త్య వశిష్ఠ జన్మసంగతి 1 మ-166 సూక్తములో సూచితము. 1 మ-171 సూక్తములో ఇంద్రాగస్త్యుల సంవాదమున్నది. 1 మం-179 సూలో లోపాముద్రాగస్త్యుల సంవాద మున్నది. లోపాముద్ర అగస్త్యునితో నన్నుపొందుము నేను నిన్ను ముసలి తనము వరకు సేవించితిని. ఇంక మనము సుఖింతమనుమ. అపుడా అగస్త్యుడు సుఖము మనకు బంధమగును. భోగముల జయింతము అనును. గురు గురువత్నుల సంవాదము వినరాదు. విన్నచో పాప మంటు కొను వని అగస్త్య శిష్యుడు బ్రహ్మచారి యనును. అంగిరసుడు శౌనహోత్రుడయి పిదప భృగు వంశస్థుడై భార్గవుడైన శౌనకుడయ్యెను. అతడె గృత్స మదుడు. అతడు రెండవ మండలమునకు ద్రష్ట, ఐషీరథి యయిన కుశికుడు ఇంద్రునితో తుల్యుడైన కుమారుని గోరి బ్రహ్మచర్యము చేసెను, వానికి ఇంద్రుడే గాధి పుత్రుడై విశ్వామి తుడుగ పుట్టెను. అతడు మూడవ మండలమును దర్శించెను విశ్వామిత్రునికి నదీద్వయముతో గలిగిన సంభాషణము శిశవ సూక్తమున

వర్ణింప బడెను. అందు నదులతో మీడుగమనము చాలించి శాంతి పొందమనును. అప్పుడు వృత్రాసురుని జంపిన యిందుని యాజ్ఞచే మేము ఇటు ప్రవహించుచున్నామనిచెప్పును, 62సూక్తములో విశ్వామిత్రుడు ఇంద్రవరుణులను స్తుతించుట వారికి సోమరస మిచ్చుట సుఖమగు సోమరస మానుడని వర్ణనము గలదు. ఇంక అయిదవ మండలమును వామ దేవుడైన గౌతముడు దర్శించెను. అందు వైశ్వానరాగ్ని స్తుతింపబడెను. 28వ సూక్తములో

అహం మనురభవం సూర్యశ్చాహం
కక్షీవాగ్ం ఋషిరస్మి విప్రః.....
అహంకుత్స మార్జునేయం న్యృం జేఽహం
కవిరుశనా పశ్యత మా 4-26 1

నేను మనువు నయితిని, నేను సూర్యుడ నైని, కక్షీవంతుడనగు ఋషిని, విప్రుడ నైతిని, నర్జునీసుతుడనైన ఋషిని నేను ఉశనా కవిని, నన్ను చూడుడు, పక్షిశ్రేష్ఠమగు శ్యేనము సోమరసము (గరుత్మంతుడు) తెచ్చి యీయగా నింద్రుడు త్రాగి శత్రుల జంపెనని వర్ణనలు గలవు. 57వ సూక్తములో సీత (నాగలిచాలు) వర్ణన గలదు.

అర్వాచీ సుభగే భవసీతే వందామహే త్వా
యథానః సుభగాససి యథానః సుఫలాససి

ఓ సౌభాగ్యము గల సీతా! (నాగలిచాలు!) నీకు నమస్కారము నీవు సౌభాగ్యమును సుఫలములను ఇచ్చుదానవు.

ఇంద్రః సీతా నిగృహ్ణాతు పూషాను యచ్ఛతు
సానః పయస్వతీ దుహాముత్తరా ముత్తరాంస మాతు

సీతను ఇంద్రుడు (వర్షాధి దేవత) నిగ్రహించుగాక, పూష యిచ్చుగాక, అది పయస్సులు గలదై ఎక్కువ సస్యములను పితుకుగాక.

అయిదవ మండలమును అత్రి దర్శించెను, 25వ సూక్తములో అగ్నిని గూర్చి యిట్లు చెప్పబడినది.

అగ్నిర్దేవేషు రాజత్యగ్ని ర్మర్తేష్వా విశన్
అగ్నిర్నో హవ్య వాహనోఽగ్నిం ధీభిః సపర్యత

అగ్ని దేవులలో ప్రకాశించుచున్నాడు, అగ్ని మనుష్యులలో, ఆవేశించుచున్నాడు, అగ్ని హవ్యములను వహించువాఁడు, అగ్నిని స్తుతులతో సేవింపుడు.

ఆరవ మండలమును బార్హస్పత్యుడగు భరద్వాజుఁడు దర్శించెను. దీనిలో అగ్నీంద్రస్తుతి ఎక్కువగా నున్నది. 61వ సూక్తములో సరస్వతి స్తుతించబడెను.

ఏడవ మండలమును వశిష్ఠుడు దర్శించెను. 18వ సూక్తములో సుదాసరాజు యొక్క యజ్ఞస్తుతి గలదు. 33వ సూక్తములో వశిష్ఠుడు మిత్రావరుణుల వల్ల అప్సరస ఊర్వశికి పుట్టినట్లు వర్ణింపబడినది. 103వ సూక్తములో వర్షమునకై వశిష్ఠుడు మండూక దేవతను స్తుతించెను. (8-103).

15 వ ఋక్కులో ప్రగాథుడు ఐంద్రము బార్హస్పతము వగు ద్విపద గాథాదికము త్రిష్టుబంతము వరకు ద్వ్యచము దర్శించెను, అఘౌరుడయి భ్రాతయైన కణ్వునికి పుత్రుడయ్యెను. ప్లాయోగియగు అసంగి యు స్త్రీ అయి మరల పురుషు డయ్యెను. అతడు మేధాధితికి దానమిచ్చి "స్తుహి స్తుహి" స్తుతింపుము స్తుతింపుము అని నాలుగు ఋక్కులలో తన్ను స్తుతించెను. అతని వత్సి అంగిరసి యగు శాశ్వతి పురుషత్వమును పొంది వీనికి ప్రీతురాలై చివరి ఋక్కులో స్తుతించెను. తొమ్మిదవ మండలమును అనేక ఋషులు దర్శించిరి. పవమాన పవిత్ర పఱచు సోమమను పేరుగలది. దీనిలో దేవత సోముడు ఈ మండలములో ఓషధీశుడగు చంద్రుడు గోమాతలవలె సోమరస మిచ్చి దేవతలకు మనుష్యులకు కోరికలు దీర్చుచున్నాడని వర్ణింప బడెను.

సూర్యస్యరశ్మయో ద్రావయిత్నవో
మత్సరాసః ప్రసువ సాక ఘ్నేరతే

తం తుంతతం పరిగర్భా సః అశ్వో
నేంద్రాదృతే వవతే ధామకించన (ఋ 3-68-1)

సూర్యుని కిరణములవలె మిగుల ప్రసరించి శత్రువును తఱుముచున్నవి. ఇంద్రునికి శక్తిగమ్మచున్నవి. ఇంద్రుని గాక ఇతర దేవులను పొందవు.

అనః పవస్వ వసువద్ధిరణ్య వదశ్వావ
ద్గోమద్యవమత్ సువీర్యం యూయంహి సోమ
పితరోమ మమ స్థనదివో మూర్ధానః
ప్రస్థితా వయస్కృతః (9-67-8)

ఇదే విధముగ సామాన్యముగ వేదములో దేవతలను, ఆహ్వానించి వారికి కృతజ్ఞతా పూర్వకముగ సోమరసాదులను అర్పించి తమ కోరికలను తీర్చమనుట అను విషయము ముఖ్యముగా నున్నది. ఇంతేకాకుండ సృష్టి రహస్యములను తెలుపుట యున్నది ఆ దేవతలను అగ్నిద్వారా ఆహ్వానించి వారికి ఆహుతులర్పించి యజ్ఞములు చేయుట ముఖ్య విషయమై యున్నది వర్షము పశుసంపద, పుత్రసంతతి. స్వర్గప్రాప్తి మొదలైనవి యజ్ఞాదుల ద్వారా సిద్ధించుట ఇందు చెప్పబడినది.

మచ్చుకు ఈ సంపుటిలో కొన్ని మంత్రములకు ఎడమ ప్రక్క మూల మంత్రము దానికి సంస్కృత వివరణగలదు. కుడివైపు ఆ మంత్రమునకు అనుష్టుప్ శ్లోకానువాదము దానిక్రింద తెలుగు అనుష్టుప్ ఛందస్సులోనే తెనుగు అనువాదము గలదు. ఇట్లే ముందుగా యజుస్సామాథర్వణ వేదములకు మూలమంత్రము దానికి సంస్కృత వివరణాదులు లేకుండ కేవలము తెనుగు అనువాదము మాత్రముతో ఒక్కొక్క సంపుటము ప్రకారము ప్రచురింపబడును. వీదవ తక్కిన భాగములు వచ్చును

వేదములకు సాయణాచార్యులు కర్మకాండ పరముగా వ్యాఖ్యవ్రాసెను. ఇదే సరియైనదిగా తోచుచున్నది. దయానందాదులు జ్ఞానపరముగా వ్రాసిరి అది సరికాదేమో అనిపించుచున్నది. అరవిందయోగి సూచన ప్రకారము వాసిష్ఠ గణపతిముని శిష్యుడు కపాలి శాస్త్రిగారు ఋగ్వేదము కొంత భాగము

నకు అధ్యాత్మిక పరముగ వ్యాఖ్య వ్రాసిరి. అదికూడ నేను చూచుట జరిగినది.

ఈ ఆర్షవిజ్ఞాన పరిషత్తు ప్రచురించిన అపూర్వ ప్రచురణలను ఆదరించి ఈసంస్థ కార్యక్రమములకు ప్రోత్సాహమీయు ఆంధ్ర సోదరులకు మనవి చేయుచున్నాను.

స్వర సహితముగా ఉచ్చరించువారికి అర్థము తెలియదు, అర్థము తెలిసినవారికి స్వరముగాదు., రెండుతెలిసినవారికి భక్తి భావనలేదు, కనుక స్వరము అర్థము భక్తిభావన గలిగి ఆచరించుట ముఖ్యము. అపుడే జీవితము ధన్యమగును.

" ఇట్లు పై గుర్తు గలది స్వరితము ,, ఇట్లు క్రింద గుర్తు గలది అనుదాత్తము. గుర్తు లేనిది ఉదాత్తము అని సవరించుకొన ప్రార్థన.

దశోపనిషత్తులు, షడ్దర్శనములు సర్వదర్శనముల సంగ్రహము నిరుక్త వైదిక వ్యాకరణాదులతో వేదవిజ్ఞానము మొదలగునవి ప్రచురింపబడి నవి అవి గూడ ఆంధ్రులు ఆదరించగోరుచున్నాను.

14-2-90
33. కిర్లంపూడి లే ఔటు
విశాఖపట్నం-530 003

క్షేమము
బుధ విధేయుడు
చర్ల గణపతిశాస్త్రి

ఏకం సద్విప్రా బహుధా వదంతి
అగ్నిం యమం మిత్రం మాతరిశ్వానమాహుః

ఒకే సత్యబ్రహ్మమును మేధావులు అగ్నిగాను యమునిగాను సూర్యునిగాను
వాయువునుగాను పరబ్రహ్మమునుగాను అందురు.

సర్వంఖల్విదం బ్రహ్మ
ఈసర్వ ప్రపంచము బ్రహ్మ స్వరూపమే
పరబ్రహ్మమునకు నమస్కారము
శ్రీమన్నారాయణ రూప పరమాత్మకు నమస్కారము

ఋగ్వేద సంహిత
(మూలతాత్పర్య సహితము)

"విశ్వం విష్ణుర్వషట్కారో, యజ్ఞోయజ్ఞపతిః శివః
వేదోవేద విదవ్యంగ్యో యోగీశః సర్వకామదః

(విష్ణు సహస్రనామము)

పరమేశ్వరుడగు నారాయణుడు ప్రపంచమును సృజించి అందు ప్రవేశించెను గాన (విశతీతి విష్ణుః) విష్ణువు అనబడెను. 'సర్వం విష్ణుమయం జగత్' అని పెద్దల సూక్తి. ఆ మహావిష్ణువు ఆయా పనులను చేయుటకు- అనఁగా వెలుగు ప్రకాశము ఇచ్చుచు దేవులకు దూతయయి ఆహ్వానించు అగ్నిగాను, వర్షించి రక్షించు ఇంద్రుడుగాను ప్రాణములను నిలుపుటకు వాయువుగాను జలాధిపతియై రక్షించు వరుణుడుగాను ప్రపంచమున అంధకారము పోగొట్టి జ్ఞానము ప్రసాదించు సవిత (సూర్యుడు) గాను అయ్యెను.

ఇట్లే శ్రీ మహావిష్ణువు సర్వరూపములను రామ, కృష్ణ, వెంకటేశ్వర, శ్రీనివాస, శివ, వినాయక స్కందాది సర్వనామములను ధరించి కోరికలిచ్చి రక్షించును. 'యజ్ఞో వై విష్ణుః' అను శ్రుతిని బట్టి యజ్ఞమనఁగా విష్ణువే. యజ్ఞములలో ఋక్కులద్వారా దేవులను పిలిచి స్తుతించువానిని హోత అందురు. యజుస్సులచే హోమము చేయించువానిని అధ్వర్యువు అని సామలచే గానము చేయువానిని ఉద్గాత అని అధర్వణ మంత్రములచే ఇష్ట కర్మలను చేయించువానిని బ్రహ్మ అని అందురు. ఆరోగ్యమిచ్చువారు అశ్వినీ దేవులు సంపద జ్ఞానము ఇచ్చువారు లక్ష్మీ సరస్వతీ పార్వతులు ఆయా కర్మలందు మంత్రములచే ఆహ్వానించి సోమరసాదులిచ్చి కోరికలు దీర్చమని యజ్ఞము చేయువాడు (యజమానుడు) అగ్ని ఇంద్ర సూర్య వరుణాశ్వినీ దేవాదులను ఆహ్వానించును. ఈ పనులు అన్నిటిని హోత అధ్వర్యువు ఉద్గాత బ్రహ్మలు ఆయా సమయములందు కర్మలు నిర్వర్తింతురు. అగ్ని హోత (అందఱను ఆహ్వానించు ఋత్విక్కు) దూత అని గ్రహింపవలెను. అందుచేతనే అన్ని మంత్రములచేతను దేవాహ్వానము దేవస్తుతులు చేయబడెను. వారికి అర్ఘ్యాదులిచ్చి అతిథి సపర్యలు చేయబడెను.

ఋగ్వేద సంహితా

ప్రథమోఽష్టకః—ప్రథమం మండలమ్
ప్రథమోఽధ్యాయః—ప్రథమోఽనువాకః

మధుచ్ఛందా వైశ్వామిత్రో ఋషిః-అగ్నిర్దేవతా గాయత్రీఛందః
పిపీలికా మధ్యానిచృత్, నిచృత్, యవమధ్యావిరాట్, విరాట్.

నవర్చం సూక్తమ్

"అయం స్వరితచిహ్నః, అయం అనుదాత్తచిహ్నః, చిహ్నరహిత ఉదాత్తః అగ్నిః ప్రత్యక్షదైవః ప్రకాశః అగ్నిః జ్యోతిః అగ్నిః. సర్వ దేశేషు సర్వ కాలేషు జఠరేచ అగ్నిః శుభకార్యాదిషు యజ్ఞేషు అస్తి చ. అగ్ని ప్రదక్షిణం కుర్మః। అగ్నిః దేవదూతః అగ్నిః దేవానాం ప్రథమః ముఖ్యః అగ్రతః నయతి అగ్నిః। అగ్నిః విష్ణుః అగ్నిః శివః అగ్నిః బ్రహ్మా అగ్నిః సూర్యః ప్రాణినాం బహిః అగ్నిః హృదయ గృహాయాం అగ్నిః తం నారాయణరూపం స్తుమః నమామః। అగిర్నభవతి యది సర్వమంధకార ఏవ అగ్నిరేవ జీవనమ్.

ఓమ్— అగ్నిమీ"శే పురోహి'తమ్। యజ్ఞస్య' దేవ మృత్విజ'మ్।
హోతా'రం రత్న, ధాత'మమ్॥ 1

2 అగ్నిః పూర్వే'భి, రృషి'భి,। రీడ్యో, నూత'నై రుత।
సదేవా ఏహ వ'క్షతి॥ 2

3 అగ్నినా'రయి మ"శ్నవత్। పోష"మేవ దివే"దివే
యశసం" వీరవ"త్తమమ్॥ 3

4 అగ్నే" యం యజ్ఞ మ"ధ్వరమ్ విశ్వతః" పరిభూరసి"।
స ఇద్దేవేషు" గచ్ఛతి॥ 4

తెనుగు ఋగ్వేద సంహిత

మొదటి అష్టకము — మొదటి మండలము
మొదటి అధ్యాయము—మొదటి అనువాకము

మధుచ్ఛందుఁడు ఋషివిశ్వామిత్రుని కొడుకు. అగ్నిదేవత. గాయత్రి ఛందస్సు పిపీలికా మధ్యానిచృత్తు, నిచృత్తు, యవమధ్యవిరాట్టు విరాట్టు

తొమ్మిది ఋక్కులు గల సూక్తము.

'ఇది స్వరిత చిహ్నము. ,ఇది అనుదాత్త చిహ్నము. చిహ్నము లేనిది ఉదాత్తము.

అగ్ని ప్రత్యక్ష దైవము, వెలుగు అగ్ని, జ్యోతి అగ్ని అన్నిచోట్ల అన్ని కాలములందు జఠరమందు అగ్ని, శుభకార్యాదులందు యజ్ఞము లందును గలడు. అగ్నికి ప్రదక్షిణము చేయుదుము. అగ్నిదేవులను పిలుచు దూత, అగ్ని దేవులలో మొదటివాఁడు అగ్ని దేవతలకు ముఖము. అగ్ర మున నడపువాడు అగ్ని. విష్ణువు అగ్ని శివుడు అగ్ని బ్రహ్మ అగ్ని సూర్యుఁడు అగ్ని ప్రాణుల వెలువల, ప్రాణుల హృదయగుహలోన గలడు. నారాయణ రూపుడగు అగ్నికి నమస్కారము. స్తుతింతుము, నమస్క రింతుము. అగ్ని లేనిచో సర్వము అంధకారమె. అగ్ని జీవితము.

1 ఓమ్, అగ్నిదేవుని స్తుతింతుము. అతఁడు పురోభివృద్ధిని కోరు హితుడు. యజ్ఞము చేయించు ఋత్విక్కు. దేవుల ఆహ్వానించువాఁడు, యజ్ఞాది శుభ రత్నాలు ఎక్కువ ధరించినవాడు.

2 అగ్నిదేవుఁడు పూర్వపు ఋషులచేతను నేటి వారిచేతను స్తుతింపదగిన వాఁడు. అతఁడు దేవులను ఇచ్చటికి రప్పించును. 2

3 అగ్నిచేతనె మనుష్యుడు అన్నము (ధనమును) పొందును. రోజురోజు పుష్టిని కీర్తిని వీర్యమెక్కువ గల శక్తిని కూడ పొందును. 3

4 అగ్నిదేవా! నీవు హింసలేని ఏ యజ్ఞమున అంతట వ్యాపించియుంటివో అదే దేవుల నిమిత్తమై వెళ్ళును.

5 అగ్నిర్హోతా" కవిక్రతుః। సత్యశ్చిత్ర శ్రవస్తమః
దేవో దేవేభి' రాగమత్॥ 5

6 యదంగ దాశుషే త్వమగ్నే' భద్రం కరిష్యసి"।
తవేత్సత్య మంగిరః॥ 6

7 ఉప"త్వాగ్నే దివే దివే" దోషా" వస్తర్ధియావయమ్।
నమో భరంత ఏమసి॥ 7

8 రాజ"ంత మధ్వరాణాం" గోపా మృతస్య దీది"విమ్
వర్ధ" మానం స్వే దమే"॥ 8

9 సనః' పితేవ' సూనవేఽగ్నే' సూపాయనో భ'వ।
స చ"స్వా నః స్వస్తయే"॥ 9

ఇతి

ప్రథమాష్టకే ప్రథమ మండలే
ద్వితీయోవర్గః। ప్రథమం సూక్తమ్।

ద్వితీయం సూక్తం

మధుచ్ఛందా ఋషిః। వాయుర్దేవతా 1-3, వాయుర్దేవతా 4-6 ఇంద్రవాయూ 7-9 మిత్రావరుణౌ। గాయత్రీ ఛందః। 1-2 పిపీలికా మధ్యమా నిచృత్-నిచృత్।

నవర్చం సూక్తమ్

అగ్నిమీళే ఇత్యాది సూక్తవ దిదమపి అగ్నిష్టోమస్య ప్రాత రనువాకే వినియుక్తమ్

10 వాయ వా యా' హి దర్శతే మే సోమా అరం' కృతాః।
తేషాం' పాహి శ్రుధీ' వహమ్॥ 1

11 వాయ' ఉక్థేభి' ర్జరంతే త్వామచ్ఛా' జరితారః।
సుత సో'మా అహ'ర్విదః॥ 2

అగ్నిదేవుఁడు దేవుల ఆహ్వానించువాఁడు, క్రాంతదర్శి యజ్ఞమూర్తి, సత్య స్వరూపుడు, చిత్రమైన విలక్షణకీర్తి గలవాఁడు ఆ యగ్ని దేవుఁడు దేవులతో వచ్చుగాక. 5

అంగిరుడను పేరు గల ఓ అగ్నీ! హవిస్సిచ్చు యజ్ఞకు నీవు ఏ శుభము చేయుదువో అది నీకు సహజమైన సత్యమైన సంగతి. 6

అగ్నిదేవా! నీకు ప్రతిరోజును బుద్ధిపూర్వకముగా మేము నమస్కారము చేయుచు ఉపాసింతుము. 7

రాజిల్లుచు అధ్వరములను రక్షించుచు అమృతరూపమై రోజు రోజు మా యింటిలో వర్ధిల్లుచున్న అగ్నిని సేవింతుము. 8

అగ్నిదేవా! అటువంటి నీవు – సుతునకు తండ్రివలె మంచి కానుక ఇచ్చువాడవగుము. మా శుభము కొఱకు ఇటకు దయచేయుము. 9

ఇది

మొదటి యష్టకమున మొదటి మండలమున
రెండవ వర్గము. మొదటి సూక్తము.

— 2వ సూక్తము —

మధుచ్ఛందుడు ఋషి 1–3 లకు వాయువు దేవత 4–6 లకు ఇంద్రవాయువులు 7–9 లకు మిత్రావరుణులు. గాయత్రి ఛందస్సు 1–2 పిపీలికా మధ్యమ నిచృత్ ఛందస్సు 6 నిచృత్ ఛందస్సు.

తొమ్మిది ఋక్కులు గల సూక్తము.

'అగ్నిమీళే' మొదలగు సూక్తములకువలె దీనికిగూడ అగ్నిష్టోమము ప్రాతరనువాకములందు వినియోగము అగును.

వాయుదేవ! చూడఁదగినవాఁడవు. ఇవిగో సోమరసములు చక్కగ తీర్చియుంచబడినవి. వీనిని గ్రోలుము. మా ఆహ్వానము వినుము. 1

వాయుదేవ! నిన్ను ఉద్దేశించి స్తోత్ర కర్తలు సోమరసంబులు తీసి దివ్య తత్త్వజ్ఞులై సూక్తులతో నిన్ను స్తుతించుచున్నారు. 2

12 వాయో॒ తవ॑ ప్రపృంచతీ॒। ధేనా॑ జిగాతి దా॒శుషే॑
ఉ॒రూ॒ చీ సోమ॑ పీతయే॒॥ 3

13 ఇంద్ర॑ వాయూ ఇ॒మే సు॒తా ఉప॒ ప్రియో॑భి॒ రాగ॑తమ్
ఇంద॑వో వా ము॒శంతి హి॒॥ 4

14 వాయ॒ వింద్ర॑శ్చ చేతథః॒, సు॒తానాం॑ వాజినీ వసూ
తావాయా॑త॒ ముప॑ ద్రవత్॥ 5

15 వాయ॒వింద్ర॑శ్చ సున్వ॒త ఆ యా॑త॒ముప॒ నిష్కృ॑తమ్
మ॒క్షి్వ॒త్థా ధి॒యాన॒రా॥ 6

16 మి॒త్రం హు॑వే పూతదక్ష॒మ్॥ వరు॑ణంచ రిశాద॑ సమ్
ధియం॑ ఘృ॒తాచీం॒ సాధం॑తా॥ 7

17 ఋ॑తేన॑ మిత్రావరుణా వృ॒తావృ॑ధావృ॒తస్పృ॑శా॒
క్రతుం॑ బృ॒హంత మాశాథే॥ 8

18 క॒వీనో॑ మిత్రా॒వరు॑ణా తువిజా॒తా ఉ॑రుక్షయా॑।
దక్షం॑ దధాతే అపస॑మ్॥ 9

ఇతి

ద్వితీయం సూక్తమ్

అథ

తృతీయం సూక్తమ్

మధుచ్ఛందా ఋషిః 1-2 అశ్వినీదేవతే, 4-6 ఇంద్రోదేవతా, 7-9 విశ్వేదేవాః
10-12 సరస్వతీ। ద్వాదశార్చం సూక్తం।

19 అశ్వి॑నా॒ యజ్వ॑రీ॒షో॒ ద్రవ॑త్పాణీ॒ శుభ॑స్పతీ।
పురు॑ భుజా చన॒స్వత॑మ్॥ 1

వాయుదేవ! నీవు చాపిన జ్వాల యనెడు నాలుక పెద్దదై సోమరసాలు గ్రోలుటకై హవిస్సిచ్చు యజమానుని దరికి పోవుచున్నది. 3

ఇంద్రవాయుదేవులార! ఇవిగో సోమరసంబులు తీయబడినవి. ప్రియ వాక్కులతో రండు, ఈ సోమరసములు మిమ్ముఁ గోరుచున్నవి గదా. 4

వాయు దేవేంద్రులార! తెలిసికొనుడు, తీయబడిన సోమరసాలు సారముతోఁ గూడినవి. ఇక్కడకు మీరు త్వరగా రండు. 5

వాయు దేవేంద్రులారా! సోమరసాలు సిద్ధమైనవి. మీరు నాయకులు. తీయబడిన రసమునకై శీఘ్రముగా రండు. 6

పవిత్రుఁడు దక్షుఁడు అయిన సూర్యుని ఆహ్వానించుచున్నాను. క్రూరులను భక్షించు వరుణుని గూడ ఆహ్వానింతును. వారిద్దఱు దీపించు బుద్ధిని సాధించినవారు. 7

సూర్యవరుణులార! మీరు సత్కర్మచే వర్షమును ఉదకమును వృద్ధి పొందించువారు. వర్షమును ధరించినవారు, ఈ గొప్ప యజ్ఞమున వ్యాపించి యున్నవారు. 8

సూర్యవరుణులారా! మీరు మాకు క్రింతదర్శులు. అనేక జన్మలు గలవారు గొప్ప గృహములు గలవారు. బుద్ధి చాతుర్యములున్నవారు. 9

ఇది

రెండవ సూక్తము

— () —

ఇంక

మూఁడవ సూక్తము

మధుచ్ఛందుఁడు ఋషి 1-2 లకు అశ్వినీ దేవతలు 3-4-6లకు ఇంద్రుఁడు దేవత 7-9 లకు విశ్వేదేవతలు 10-12 లకు సరస్వతి దేవత. పన్నెండు ఋక్కులు గల సూక్తము.

అశ్వినీ దేవులార! మీరు యజ్ఞమును తీర్చువారు. త్వరగల చేతులు గలవారు, శుభమైనవారు, గొప్ప బాహువులు గలవారు, మీరు అన్నమును గోరువారు. 1

20 అశ్వి'నా' పురుదంససా, నరా, శవీర, యాధి,యా
ధిష్ణ్యా,వన,తం, గిరః॥ 2

21 దస్రా' యు,వాక'సః సు,తా నాస'త్యాపృ,క్త బ'ర్హిషః
ఆయా'తం రుద్రవ,ర్తనీ॥ 3

22 ఇంద్రాయా'హి చిత్రభానో, సు,తాఇ,మే త్వా,యవః'।
అణ్వీ'భి,స్తనా' పూతాసః'॥ 4

23 ఇంద్రాయా'హి ధి,యేషి,తో విప్ర"జూత, సుతావ"తః।
ఉప"బ్రహ్మా,ణి బా"ఘతః॥ 5

24 ఇంద్రాయా" హ్మ, తూతు"జాత, ఉప,బ్రహ్మాణి హరివః
సు"తే ద"ధిష్వన,శ్చనః॥ 6

25 ఓమా'స శ్చర్షణీ ధృతో, విశ్వే"దేవాస, ఆగ'త।
దా,శ్వాంసో" దా,శుష' స్సు,తమ్॥ 7

26 విశ్వే" దేవాసో" అప్తు,రః" సుతమా,గంత తూర్ణయః
ఉ,స్రా ఇ,వ స్వస"రాణి॥ 8

27 విశ్వే"దే,వాసో" అ,స్రిధ, ఏహి' మాయాసో అ,ద్రుహః'।
మేధ'ం, జుషంతః, వహ్నా'యః॥ 9

28 పా,వ,కా న,స్సర'స్వతీ, వాజే'భిర్వా,జినీ వతీ
య,జ్ఞం వ'ష్టు,ధి,యావ'సుః॥ 10

29 చో,ద,యి,త్రీ సూ,నృతా'నాం, చేతం'తీ సుమతీ,నామ్।
య,జ్ఞం ద'ధే, సర'స్వతీ॥ 11

30 మ,హో అర్ణ,సః సర'స్వతీ,ప్రచే'తయతి కే,తునా'।
ధియో, విశ్వా, విరా'జతి॥ 12

ఆద్యాని త్రీణిసూక్తాని మహావ్రతే నిష్కైవల్య ఔష్ణిహతృచా
శీతాశ స్తవ్యాని

ఇతి తృ య సూక్తమ్

ప్రథమ మండలే ప్రథమోఽనువాకః

— — —

అశ్వినులార! మీరు చాల పనులున్నవారు నాయకులు వీర్యవత్తమైన బుద్ధిగలవారు. మా స్తుతివాక్కులఁ గనుడు. 2

అశ్వినులార! మీరు వ్యాధుల పోగొట్టువారలు ఉగ్రమార్గము గల వారలు, యువకులు బలవంతులు, ఆనవము వీడి మేమిచ్చు సోమరసాలు గ్రహింపుడు. 3

ఇంద్ర! చిత్రకాంతి గలవాఁడా! ఇదిగో సోమరసములు, రమ్ము, ఇవి మిమ్ము గోరుచున్నవి. అణుశక్తి గలవి విస్తరముగ నున్నవి. 4

ఇంద్ర! మా బుద్ధిచే విప్రులచే ప్రేరేపింపఁ బడితివి. సోమరసాలు దీర్చి నిన్ను స్తుతించు మంత్రముల నుద్దేశించి రమ్ము. 5

ఇంద్ర! గుఱ్ఱములతో త్వరగా మా మంత్రములు గ్రహింప రమ్ము. తీసిన సోమరసాలు గల మాకు సౌఖ్యము గూర్చుము. 6

ఓ విశ్వే దేవులార! మీరు రక్షకులు మనుష్యులను పోషించువారు మా దగ్గరకు రండు. సోమరసాలిచ్చు యజమానుల దరికి రండు. 7

ఓ విశ్వేదేవులార! జలమిచ్చుచు తమ యిండ్లకు గోవులువలె త్వరగా సోమరసంబు గ్రహించుటకు రండు. 8

విశ్వేదేవులార! క్షతిలేనివారై బహు ప్రజ్ఞ కలవారై ద్రోహము తల పెట్టక హవిస్సును పొందఁగా పోషకులై రండు. 9

సంపదలతో నిండి పావనియైన సరస్వతి బుద్ధి అను ధనముతో మా యజ్ఞమును ఎప్పుడు గోరుచుండుఁ గాక. 10

సత్యములను ప్రేరేపించుచు సుబుద్ధులను గూర్చుచు సరస్వతి మా యజ్ఞమును ధరించుఁగాక. 11

మహాసముద్రమును దర్శనకర్మచే చూపుచు మాకు సరస్వతి బుద్ధులను ప్రకాశింపఁజేయుఁగాక. 12

మొదటి మూడు సూక్తములు మహావ్రతమున నిష్కేవల్య ఔష్టిహత్య చాశీతియంది శస్తవ్యములు.

ఇది

మూడవ సూక్తము

మొదటి మండలమున మొదటి అనువాకము.

— — —

అథ అనువాకః ద్వితీయః

4 చతుర్థం సూక్తమ్

31 సు॒రూ॒ప॒కృ॒త్నుమూ॒తయే॑ సు॒దుఘా॑ మివ గో॒దుహే॑
జు॒హూ॒మసి॒ ద్యవి॑ ద్యవి॥ 1

32 ఉప॑ నః॒ సవ॒నా గ॑హి సోమ॑స్య సోమపాః పిబ।
గో॒దా ఇద్రే॒వతో॒ మదః॑॥ 2

33 అథా॑తే అంత॑మానాం విద్యామ॑ సుమతీనాం।
మానో॒ అతి॑ ఖ్య॒ ఆ గ॑హి॥ 3

34 పరే॑హి॒ విగ్ర॒మస్తృ॑త॒ మింద్ర॑ం॒ పృచ్ఛా॒ ఏత॒శ్చిత॑మ్
యస్తే॒ సఖి॑భ్య॒ ఆ వరమ్॑ 4

35 ఉ॑తబ్రువంతునో॒ గిదో॒ నిరన్యత॑ శ్చిదారత
దధా॑నా॒ ఇంద్ర॒ ఇద్దువః॑ 5

36 ఉ॒తవః॑ సు॒భగాం॑ అ॒రిర్వో॒చేయు॑ ర్దస్మ॒కృ॒ష్టయః॑
స్యామే దింద్ర॑స్య॒ శర్మ॑ణి॥ 6

37 ఏవమా॒శుమా॒శవే॑ భర యజ్ఞ॒శ్రియం॑ నృమాద॑నమ్।
పతి॒ యన్మ॑ంద॒ యత్సు॑ఖమ్॥ 7

38 అ॒స్య పీ॒త్వా శ॑తక్రతో ఘ॒నో వృ॒త్రాణా॑ మభవః।
ప్రావో॒ వాజే॑షు వా॒జినమ్॑ 8

39 త్వం త్వా॒ వాజే॑షు వా॒జినం॑ వా॒జయా॑మః శతక్రతో।
ధనా॑నా మింద్ర సా॒తయే॑। 9

ఇంక రెండవ యనువాకము

4 వ సూక్తము.

శుభమైన కార్యము చేసిన యింద్రుని-పి లు పిదుకుటకై గోవునువలె-రోజురోజు మా రక్షణకై ఆహ్వానించుచున్నాము. 1

సోమరసము గ్రోలు ఓ ఇంద్రా! మా యజ్ఞముదగ్గరకు సోమరసముకై రమ్ము. సోమము త్రాగుము. ధనముగల నీ సంతోషము మాకు గోవుల నిచ్చునది యగును. 2

ఇంక సోమము త్రాగి ఇంద్రా! మా దగ్గఱనున్న సుమతులతో మేమున్నాము మాకు బుద్ధి ప్రసాదించుటకై మమ్ము దాటి నీ రూపము ఇంకొకరికి చూపదు. నీవు మా దరికే రమ్ము. 3

ఏ యింద్రుడు నీ సఖులైన ఋత్విక్కులకై అంతట ధనమిచ్చుచున్నాఁడో అట్టి మేధావియు హింసింపనివాడును అగు ఇంద్రుని దరికి వెళ్ళి మేధావియగు నన్ను గూర్చి (నేనెట్టివాఁడనో) అడుగుము. 4

పరిచర్యను ఇంద్రునికి చేయుచు హోతలు, ఇంద్రుని నిందించువారిని ఇక్కడనుండి వెళ్ళగొట్టి యింద్రుని స్తుతింతురు గాక. 5

1 శత్రువులను క్షయింపజేయు ఓ ఇంద్ర! 2 మనుష్యులు శత్రువులు గూడ శోభన ధనయుక్తులనుగా మమ్ము అందురు గాక! ఇంద్రుని సుఖము విషయమై యుందును గాక! 6

1 సోమ యాగమందు నిలిచియున్న యింద్రునికై ఈ సోమము త్వరగా తెమ్ము. ఆ యజ్ఞ సంపద నరులగు యజమానులను సంతోషపెట్టునది. ఈ సోమము నిమిత్తమై ఇంద్రుని సంతోషపెట్టునది. 7

ఓ శతక్రతూ! ఇంద్ర! ఈ సోమరసము త్రాగి వృత్రాసురులలో ఘనుఁడవైతివి. యుద్ధములలో యుద్ధ నిపుణుఁడవైతివి. యుద్ధములలో బహు నిపుణుఁడవైతివి. 8

శతక్రతూ! నిన్ను యుద్ధములలో నేర్పరినిగా అన్నవంతునిగా జేసితిమి. ధనములు పొందుటకు నిన్ను సేవించుచున్నాము. 9

40 యోరా॒యో॒ వనిర్మహాంస్తు॑ ప్రా॒రః సు॑న్వతః సఖా॑।
తస్మా॒ ఇంద్రా॑య గాయత॥ 10

ఇతి

చతుర్థం సూ॒క్తమ్

— () —

అథ

పంచమం సూ॒క్తం

41 ఆత్వేతా నిషీద తేంద్ర మభి ప్రగా॑యత।
సఖాయః స్తోమ॑ వాహసః 1

42 పు॑రూ తమం పురూణామీశా॑నం వార్యా॑ణామ్।
ఇంద్రం॑ సోమే సచా సుతే। 2

43 సఘా సోయోగ భువ॑త్స రా యేసపుర॑ం ధ్యామ్
గమ ద్వాజే॑భిరా స నః॑। 3

44 యస్య॑ సంస్థే న వృణ్యతే॒ హరీ॑ స॒మత్సు॒ శత్ర॑వః।
తస్మా ఇంద్రాయ గాయత। 4

45 సు॒త॒పావ్నే॑ సు॒తా ఇ॒మే శుచ॑యో యంతి వీ॒తయే॑।
సోమా॑సో॒ దధ్యా శిరః॥ 5

46 త్వం సు॒తస్య॑ పీ॒తయే॑ స॒ద్యో వృ॒ద్ధో అ॑జాయథాః।
ఇంద్ర॒ జైష్ఠ్యా॑య సుక్రతో॥ 6

47 ఆ త్వా॑ విశంత్వా॒శవః॒ సోమా॑స ఇంద్ర గిర్వణః।
శంతే॑ సంతు॒ ప్రచే॑తసే॥ 7

ఎవడు ధనములను రక్షించుచు గొప్పవాడయి యున్నాడో సత్కర్మలను జేయునో సఖుఁడో అట్టి యింద్రుని మీరు ఋత్విక్కులార! గానము చేయుడు. 10

ఇది

నాల్గవ సూక్తము.

— — —

ఇంక

అయిదవ సూక్తము.

మధుచ్ఛందుఁడు ఋషి. ఇంద్రుడు దేవత. గాయత్రి ఛందస్సు.

సఖులును స్తోమములను వహించువారునగు ఓ ఋత్విక్కులార! రండు ఇక్కడఁ గూర్చుండుడు. ఇంద్రుని గూర్చి బాగుగా గానము చేయుడు. 1

గొప్పవారిలో గొప్పవాఁడును గోరదగిన ధనములకు ప్రభువును అగు ఇంద్రుని గూర్చి కూడినవారై సోమము తీయబడినవేళ గానముచేయుడు. 2

మా యోగ క్షేమమునకై యింద్రుడు ధనంబు సుబుద్ధిని గూర్చుఁగాక. మా వృద్ధికై అన్నాదులతో వచ్చుఁగాక. 3

ఎవని యింటిలో నున్న గుఱ్ఱాలతో యుద్ధమున శత్రువులు ఎదుర్కొనలేరో అట్టి యింద్రుని మీరు స్తుతింపుడు. 4

సోమమునకు తగిన ఇంద్రునికి ఈ పవిత్రమయిన సోమములు పెరుగు గల్పఁబడినవై సిద్ధముగా నున్నవి. 5

సుకర్మ గల యింద్రా! సోమపానమునకై పుట్టి దేవతలలో శ్రేష్ఠుఁడవై పెద్దవాఁడవయి యుండితివి. 6

స్తుతివాక్కులచే గొనియాడదగిన యింద్రా! నిన్ను ఈ సోమములు సవనములు వ్యాపకములై జేరుగాక. ఇవి నీ ప్రకృష్టమైన చిత్తమునకు శుభకరములగు గాక. 7

48 త్వాం స్తోమా' అవీవృధ'న్త్వా ముక్థా శ'తక్రతో।
త్వాం వర్ధంతు నో' గిర'ః॥ 8

49 అక్షి'తోతిః సనేది మం వాజ'మింద్రః సహ'స్రిణమ్।
యస్మిన్విశ్వాని పౌంస్యా॥ 9

50 మానో మర్తా' అ'భి ద్రు'హంత మూనా'మిందో గిర్వణః।
ఈశా'నో యవయా వధమ్॥ 10

ఇతి
పంచమః సూక్తః

— () —

అథ
షష్ఠః సూక్తః

మధుచ్ఛందా ఋషిః 1, 3, 10 లకు ఇంద్రః, దేవతా 4–7 మరుతః, గాయత్రీ ఛందః

51 యుంజంతి' బ్రధ్నమ'రుషం చరం'తం పరితస్థుషః'।
రోచంతే రోచనా దివి॥ 1

52 యుంజంత్య'స్య కామ్యా' హరీ విప'క్షసా' రథే'।
శోణా' ధృష్ణూ నృవా హ'సా॥ 2

53 కేతుం కృణ్వ న్న'కేతవే పేశో' మర్యా అపేశసే'।
సముషద్భి' రజా యథాః॥ 3

54 ఆదహ' స్వధామను పున'ర్గర్భ త్వమే'రిరే।
దధా'నా నామ' యజ్ఞియ'మ్ 4

55 వీళు చి'దారు జత్నుభి ర్గుహా' చిదింద్ర వహ్ని'భిః॥
అవి'ంద ఉస్రియా అను'॥ 5

నిన్నీ స్తోమ మంత్రములు ప్రశంసలును ఓ శతక్రతూ! వర్ధిల్లజేయుగాక. మా వాక్కులు నిన్ను వృద్ధిపొందఁ జేయుఁగాక. 8

దేనియందు వేనవేలు విశ్వపౌరుష కర్మలు ఉన్నవో అట్టి సోమ రస బలమును క్షయము పొందని వృద్ధి గల యింద్రుఁడు పొందుఁగాక. 9

మనుష్యులు ద్రోహమును తలపెట్టకుందురు గాక. స్తుతులచే గాని యాడదగిన యింద్రా! నీవీశ్వరుడవు శత్రువధను వేరుగాఁ జేయుము. 10

ఇది

అయిదవ సూక్తము.

— — —

ఇంక

ఆఱవ సూక్తము.

మధుచ్ఛందుర్రిడు ఋషి. 1, 3, 10 లకు ఇంద్రుడు దేవత. 4–9 లకు మరుత్తులు గాయత్రి ఛందస్సు.

ఆదిత్యాది రూపములున్న, రోషములేని అంతట తిరుగుచున్న యింద్రుని చుట్టు ప్రక్కలనున్న ప్రాణులు కలిసియున్నవి. ఇంద్రశక్తిచే ప్రకాశించు నక్షత్రమున ఆకాశము ప్రకాశించుచున్నది. 1

రథమందు రెండుప్రక్కల పూన్చిన అందమైన గుఱ్ఱములు వీనిని మోయుచున్నవి. అవి యెఱ్ఱనివి, బ్రీతమైనవి. అవి నరులను మోయుటలో సమర్థమైనవి. 2

ప్రజ్ఞ లేనివానికి ప్రజ్ఞ కూర్చుచు రూపము లేనివానికి చక్కగా కిరణము లతో వెలుగిచ్చుచు పుట్టితివి. 3

పిదప తన ధర్మము ననుసరించి యజ్ఞమునకు సంబంధించిన పేరు ధరించుచు మరల జన్మలను మనుష్యులు పొందిరి. 4

దృఢమైన స్థానమును గూడ భగ్నము చేసి గుహలయందుఁ గూడ ఉన్నను ఆవులను దివ్యరూపములచే పొందితివి. 5

56 దేవయంతో యథా మతిమచ్ఛా విదద్వసుం గిరః।
మహామనూషత శ్రుతమ్। 6

57 ఇంద్రేణ సంహి దృక్షసే 2 సంజగ్మానో అబిభ్యుషా।
3 మందూ సమానవర్చసా॥ 7

58 అనవద్యైరభిద్యుభిర్మఖః సహస్య దర్శతి
గణైరిన్ద్రస్యకామ్యైః॥ 8

59 అతః పరిజ్మన్నాగహి దివో వా రోచనాదధి।
సమస్మిన్నృంజతే గిరః॥ 9

60 ఇతోవా సాతిమీమహే దివోవా పార్థివాదధి।
ఇంద్రం మహో వా రజసః॥ 10

ఇతి

షష్ఠః సూక్తః

అథ సప్తమః సూక్తః

మధుచ్ఛందా ఋషిః ఇంద్రో దేవతా గాయత్రీ ఛందః

61 ఇంద్ర మిద్గాథినో బృహదింద్ర మర్కేభిరర్కిణః।
ఇంద్రం వాణీరనూషత 1

62 ఇంద్ర ఇద్ధర్యోః సచా సంమిశ్ల వచోయుజా।
ఇంద్రో వజ్రీ హిరణ్యయః॥ 2

63 ఇంద్రో దీర్ఘాయ చక్షస ఆ సూర్యం రోహయద్దివి।
విగోభిరద్రిమైరయత్॥ 3

64 ఇంద్రం వాజేషు నోఽవ సహస్రప్రధనేషు చ।
ఉగ్ర ఉగ్రాభిరూతిభిః॥ 4

65 ఇంద్రం వయం మహాధన ఇంద్రమర్భే హవామహే।
యుజం వృత్రేషు వజ్రిణమ్॥ 5

తాము దేవులు కాగోరుచు బుద్ధికొలంది స్తోతలు వసువులతో గూడిన ప్రసిద్ధులైన గొప్ప మరుద్గణము పొందగోరి స్తుతించిరి. 6

ఓ మరుద్గణమా! 1 భీతిలేని యింద్రునితోఁ గలిసి చూడబడుచున్నావు. మీరిద్దరు ముదము గలిగి సమాన వర్చస్సు గలిగియుంటిరి. 7

దోషములేని, దివమునకు సంబంధించిన కామములు గల మరుద్గణముతో గూడిన సహస్రబలము గల యింద్రుని ఈ యజ్ఞము అర్చించుచున్నది. 8

ఈ మరుద్గణ స్థానమునుండి 1 అంతట వ్యాపించిన ఓ మరుద్గణమా! ప్రకాశించు ద్యులోకము నుండి గాని రమ్ము. ఈ యజ్ఞ కర్మయందు ఋత్విక్కు స్తుతులతో నిన్ను అనుగ్రహింపజేసికొనుచున్నాడు. 9

నేను గొప్పగా ప్రకాశించు దివమునుండి గాని భూమినుండి గాని యింద్రుని ధనమును గోరుచున్నాము. 10

ఇది ఆరవ సూక్తము.

ఇంక ఏడవ సూక్తము

నృమేధుడు ఋషి ఇంద్రుడు దేవత గాయత్రి ఛందస్సు

సామగానము చేయు నుద్గాతలు బృహత్సామముతోను, యజ్వలు, ఋక్కులతోను అధ్వర్యులు యజుస్సులతోను ఇంద్రుని స్తుతించుచున్నారు. 1

చెప్పినట్లే వినునట్టి గుణములతో గూడిన మిత్రుల తోడ ఇంద్రుడు వజ్రమునుచాచి హిరణ్మయుండై యిటు వచ్చుచున్నాడు. 2

ఈ యింద్రుడు దీర్ఘముగా చూచుటకై దివమునందు సూర్యుని అధిరోహింపజేసెను. ఆ సూర్యుడు తన కిరణములతో పర్వతమును (లేత నేలమును) వెలిగింపజేసెను. 3

ఓ యింద్ర! నీవు ఉగ్రుడవై వేయి గుఱ్ఱాలు ఏనుగులు గల యుద్ధములందు ఉగ్రమైన రక్షణలతో మమ్ము రక్షింపుము. 4

మేము మహాధనము నిమిత్తమై ఇంద్రుని ఆహ్వానింతుము. స్వల్ప ధనము నిమిత్తము గూడ ఆహ్వానింతుము. శత్రువులు రాగా యుక్తుడై ఇంద్రుఁడు వజ్రాయుధము గలవాడయి యున్నాడు. 5

66 సనో' వృషన్నముం చరుం' సత్రా' దావన్నపా' వృధి।
ఆ స్మభ్య మప్ర'తి ష్కుతః॥ 6

67 తుంజే తుం'జే య ఉ త్త'రే స్తోమా, ఇంద్ర' స్యవజ్రిణ'ః।
న వి'ంధే అస్య సుష్టుతిమ్॥ 7

68 వృషా'యూధేవ వంస'గః కృష్టీ రి'యర్యోజ'సా।
ఈశా'నో అప్రతిష్కుతః॥ 8

69 స ఏక'శ్చర్షణీనాం వసూ' నామిరజ్యతి'।
ఇంద్రః పంచ' క్షితీనామ్॥ 9

70 ఇంద్రం' వో విశ్వతస్పరి హవా'మహే జనే'భ్యః।
అస్మాక'మస్తు కేవ'లః॥ 10

ఇతి

ప్రథమ మండలే ద్వితీయోఽనువాకః

సప్తమః సూక్తః

— () —

అథ

తృతీయానువాకే అష్టమః సూక్తః

ఇంద్రో దేవతా గాయత్రీ ఛందః మధుచ్ఛందా ఋషిః

71 ఏంద్ర' సానసిం రయిం సజిత్వా'నం సదా సహమ్।
వర్షి'ష్ఠ మూతయే' భర॥ 1

2 నియేవ' ముష్టిహత్యయా, నివృత్రా రుణధామహై।
త్వోతా'సో న్యర్వ'తా॥ 2

7 7ఇంద్ర త్వోతా'స ఆ వయం వజ్రం ఘనాద'ధీమహి।
జయే'మ సంయుధి స్పృధః॥ 3

అమితమగు ధనముల నిచ్చు నిందా్ర! వర్షములనిచ్చు నిందా్ర! మా యెదుట నున్న మేఘమును విడగొట్టుము. మా కైస్కలితుడవు గాక యుండుము. 6

ప్రతి దానమందు వజ్రియైన ఇందు్రని స్తుతించు ఏ స్తోమములున్నవో అవి యింద్రుని స్తుతించుటకుఁ జాలినవి కావని నేను తలఁతును. 7

ఎట్లు మఁచి వంశము గల ఎద్దు తన మందలోనివానిని తిరస్కరింపదో అట్లే ప్రభువైన యిందు్రడు మనుష్యులను మారు మాట లేకుండ, తిరస్కరింపక గ్రహించును. 8

ఒక యింద్రుడే మనుష్యులకు ధనములకును ప్రభువు. అతఁడు నిషాదులతో గూడిన అయిదు వర్ణముల లోకములను అనుగ్రహించువాఁడు. 9

విశ్వమునకు పైనున్న యిందు్రని మీకై ఆహ్వానించుచున్నాము. అతడు మన మనుష్యులకై అసాధారణుఁడై యుండును. 10

ఇది

మొదటి మండలమున రెండవ అనువాకము

ఏడవ సూక్తము.

—[]—

ఇంక

3 మూడవ అనువాకము ఎనిమిదవ సూక్తము. ఇంద్రుడు దేవత. గాయత్రి ఛందస్సు.

ఇందా్ర! సేవింపదగి, ఎప్పుడు జయశీలమై ఎల్లపుడు సహించుచు వర్ధిల్లిన ధనమును మా అభివృద్ధికై తీసికొని రమ్ము. 1

ఏ ధన బలముచేత ఏడికిలి దెబ్బచేత శత్రువులను అడ్డగింపగలమో దానిచే నీ గుఱ్ఱముచే రక్షింపఁబడి యుందిమి. 2

ఇంద్ర! నీచే రక్షింపఁబడి మేము ఆ వజ్రాయుధమును గ్రహింతుము. మేము పోరాడుచున్న శత్రువులను జయింపుము. 3

74 వయం ఊరే'భి, రస్తృ' భి, రింద్ర, త్వయా' యుజా వయమ్।
సా, స, హ్యామ' పృతన్యతః॥ 4

75 మహా ఇంద్ర"ః పరశ్చ, నుమ" హ్నత్వమ"స్తు వజ్రిణే।
దౌర్నప్ర"ధ్నా శవ"ః॥ 5

76 సమో, హేవాయ ఆశ"త నర"స్తోకస్య, స"నితౌ
విప్రా"సో వా ధియాయవ"ః॥ 6

77 యః కుక్షిః సో'మపాత'మః సముద్ర ఇ'వ పిన్వ'తే।
ఉర్విరాపో, నకా,కుద'ః॥ 7

78 ఏవాహ్య'స్య సూనృతా, విరప్శీ గోమ'తీ మహీ।
పక్వా శాఖా, న దా శుషే'॥ 8

79 ఏవా హి తే, విభూ'తయ ఊతయ' ఇంద్ర, మావ తే।
సద్యశ్చిత్సంతి'దా, శుషే'॥ 9

80 ఏవా హ్య'స్య, కామ్యా, స్తోమ' ఉక్థం చ, శంస్యా'।
ఇంద్రా'య, సోమ' పీతయే॥ 10

ఇతి అష్టమః సూక్తః

—()—

అథ నవమః సూక్తః

మధుచ్ఛందా ఋషిః ఇంద్రో దేవతా గాయత్రీ ఛందః

81 ఇంద్రేహి, మత్స్యంధ'సో, విశ్వే'భిః సోమ, పర్వ'భిః।
మహా' నభిష్టిరోజ'సా॥ 1

82 ఏమే'వం సృజతా సు, తే మంది మింద్రా'య మంది'నే।
చక్రిం విశ్వా'ని చక్రి'యే॥ 2

83 మత్స్వా' సుశిప్ర మంది'భిః, స్తోమే'భిర్విశ్వ చర్షణే।
సచైషు సవ'నేష్వా॥ 3

ఇంద్ర! బాణములను జిమ్ము శత్రువులను నీతో గలిసి జయింతుము. సేనలతో నిండిన యజ్ఞ శత్రువులను గెల్వగలము. 4

గొప్పవాఁడైన యింద్రుడు ఉత్కృష్టమైనవాఁడు, ఆ వజ్రము ధరించిన యింద్రుఁడు ఘనుఁడు. ఆకాశమువలె గొప్పతనముచే సమర్థత గలవాడు. 5

యుద్ధములోనికి ఎవరు వచ్చిరో ఆ మనుష్యులు సంతతికోసముగాని ధనముకోసముగాని యింద్రుని సేవింతురో వారే ధీమంతులు. 6

ఏ కుక్షి ఎక్కువ సోమరసాలు త్రాగునో ఆ కుక్షి సముద్రమువలె నిండును. ఎత్తున ఉన్న జలాలవలె అది యుండును. 7

ఎక్కువ పండ్లున్న కొమ్మవలె దాతకై యింద్రుని సత్యవాక్కు జ్యోతిగలదై వివమ్రమై యుండును. 8

ఇంద్ర! నావంటి దానశీలుడైనవానికి ఆ విభూతులు ఇట్లు వర్ధిల్లుచు ఉండుగాక. 9

ఇట్లే ఈ యింద్రునికి ఋక్కు మంత్రము స్తోమ మంత్రము సోమ పానమునకై ప్రశంసయనీమై యుండును. 10

ఇది ఎనిమిదవ సూక్తము.

— — —

ఇంక తొమ్మిదవ సూక్తము.

మధుచ్ఛందుఁడు ఋషి. ఇంద్రుఁడు దేవత. గాయత్రి ఛందస్సు.

ఇంద్ర! రమ్ము, సోమరసముతో గూడిన సర్వాంగములతో మదించిన వాఁడవై ఓజస్సుతో శత్రువుల నెదుర్కొనుము. 1

సంతోషించి మాటిమాటికి విశ్వములను సృజించు నింద్రునికి తీయబడిన సోమరసముల నీయుడు. 2

విశ్వమునకు సంబంధించిన దృష్టి గల యింద్రా! మంచి దేవత గల యింద్రా! మోదమిచ్చు స్తోమ మంత్రములతో మోదమొందుము. 3

84 అస్య'గ్రమింద్రతే, గిర,ః ప్రతి,త్వా ముద'హా సత।
అజో'షా వృష,భం పతి'మ్॥ 4

85 సంచో'దయ చి,త్రిమ,ర్వాగ్రి ధ' ఇంద్ర, వరే'ణ్య,మ్।
అస,దిత్తే' వి,భు ప్రి,భుః॥ 5

86 అ,స్మాన్త్సు త్ర' చోద,యేంద్ర' రా,యే రభ' స్వతః।
తుఏ'ద్యుమ్న యశ'స్వతః॥ 6

87 సంగోమ' దింద్ర, వాజ' వదస్మే పృ,థు శ్రవో' బృ,హత్।
వి,శ్వాయు'র্ধ,హ్వ క్షి'తమ్॥ 7

88 అ,స్మే ధే'హి శ్రవో' బృ,హద్యు,మ్నం స'హస్ర, సాత'మమ్।
ఇ,ంద్ర తా' ర,థినీ,రిష'ః॥ 8

89 వసో,రింద్ర,ం వసు'పతిం గీ,ర్భిర్గృ,ణం'త ఋ,గ్మియ'మ్।
హోమ, గంతా,ర మూ,తయే॥ 9

90 సు,తే సు'తే, న్యో'కసే బృ,హద్బృ'హ,త ఏదరిః।
ఇంద్రా'య శూ,ష మ'র্చతి॥ 10

ఇతి నవమః సూక్తః

— () —

అథ దశమః సూక్తః

మధుచ్ఛందా ఋషిః। ఇంద్రో దేవతా। అనుష్టుప్ ఛందః

91 గాయ'ంతి త్వా గాయ,త్రిణోఽర్చంత్య,ర్కమ,ర్కిణ'ః।
బ్ర,హ్మాణ' స్త్వా శతక్రత, ఉద్వ,ంశమి'వ యే మిరే॥ 1

92 యత్సానో,ః సాను,మారు'హ, ద్భూర్యస్పష్ట, కర్త్వ'ం।
తదింద్రో, అర్థ'ం,చేతతి యూ,థేన' వృష్టిరే'జతి॥ 2

93 యు,క్ష్వాహి కే,శినా, హరీ, వృష'ణా కక్ష్య,ప్రా।
అథా'వ ఇంద్రసోమపా గి,రామ,ప' శ్రుతిం చర॥ 3

నీకై పైకి పెక్కు స్తుతులతో నిన్ను సేవింతును. కోరికలను వర్షించు పతియగు నిన్నిదే కొలుచుచున్నాను. 4

ఎదురుగా చిత్రమైన శ్రేష్ఠ ధనమును నాకు పంపుము. నీ దగ్గర నున్నవి గొప్ప వైభవములు. 5

వేగముగా వచ్చుచు, కీర్తిని గూర్చు ధనముకై రమ్ము. బహు ద్యుతి గల యింద్రా! మమ్ము ప్రోత్సహింపుము. 6

ఇంద్రా! కాంతి గలిగి సుసంపన్నమైన గొప్ప ధనమును దివ్య శ్రవణమును చిరాయువును మాకిమ్ము. 7

ఇంద్ర! దివ్య శ్రవణము వేల ప్రయోజనములు గూర్చు బహు ధనమును శీఘ్రమైన వాంఛను మాకై ఇమ్ము. 8

వసుపతియు స్తుతులతో స్తుతింపఁ దగినవాడును ఋక్కులతో కొలవగల యిందుని రక్షణకై ఆహ్వానింతుము. 9

తీయబడిన ప్రతి సోమరసము నిమిత్తమై స్థిరవాసియగు నిందుని యజమానుఁడెంతో సమర్థతతో స్తుతించుచున్నాడు. 10

ఇది తొమ్మిదవ సూక్తము.

—()—

ఇఁక పదవ సూక్తము.

మధుచ్ఛందుడు ఋషి. ఇంద్రుడు దేవత. అనుష్టుప్పు ఛందస్సు.

స్తోత్రము చేయువారు స్తుతింపదగిన నిన్ను ఋక్కుతో స్తుతించుచున్నారు. శతక్రతో! ఇంద్రా! బ్రహ్మలు ఇంటిపైనున్న దూలమును వలె నిన్ను పొందిరి. 1

చటియనుఁడి చటియను వలె నిన్ను సత్కర్తవ్యముతో అధిరోహించుచున్నారు. అప్పుడిందుడు తన గణముతో కోర్కెలను వర్షించును. 2

జూలు గలిగి ఒలిసి కోర్కెలు తీర్చు గుఱ్ఱములవలె నీవు సోమరసంబు త్రావుచు మా స్తుతులతో విహరించుము. 3

94 ఏహి, స్తోమా అ,భి స్వరాభి గృ'ణీ,హ్యేరు'వ।
బ్రహ్మ' చనో వసో, సచేంద్ర' య,జ్ఞం చ' వర్ధ యః॥ 4

95 ఉ,క్థమిం,ద్రా'య, శస్య,ం వర్ధ'నం పురుని,ష్షిధే'।
శ,క్రో యథా' సు,తేషు' ణో రారణ' త్స,ఖ్యేషు' చః॥ 5

96 తమిత్స'ఖిత్వ ఈ'మహే, తంరా,యే తం సు,వీర్యే'।
స శ,క్ర ఉ,త న,ః శక,దిం,ద్రో, వసు, దయ'మానః॥ 6

97 సు, వి,వృత'ం సునిరజ, మింద్ర, త్వాదా'త, మిద్యశః।
గవా,మప' వ్ర,జం వృ'ధి కృణు,ష్వరాధో' అద్రివః॥ 7

98 న,హిత్వా, రోద'సీ ఉ,భే ఋ'ఘా,యమా'ణ, మిన్వ'తః।
జేష,ః స్వ'ర్వతీర,పః స'ంగా అ,స్మ,భ్య'ం ధూను హి॥ 8

99 అ,శ్రు'త్కర్ణ,శ్రు,ధీ హవ,ం నూచి ద్దధిష్వమే, గిరః।
ఇంద్ర, స్తోమ' మి,మం మమ' కృ,ష్వా యు,జశ్చి,దంత'రం॥ 9

100 వి,ద్మాహి త్వా, వృష'ంతమ,ం వాజే'షు హవన, శ్రుత'మ్।
వృష'ంతమస్య హూమహ ఊ,తిం స'హ్రస,సా త'మమ్॥ 10

101 ఆ తూ న' ఇంద్ర కౌశిక మందసా,నః సు,తం పి'బ।
నవ్య,మా యుః ప్రసూ తి'ర కృ,ధీ స'హ్రసా మృషిమ్॥ 11

102 పరి'త్వా గిర్వణో, గిర' ఇ,మా భ'వంతు విశ్వత'ః।
వృ,ద్ధాయు, మను, వృద్ధ'యో' జుష్టా' భవంతు, జుష్టయః॥ 12

ఇతి దశమః సూ,క్తః.

—[]—

11 అథ ఏకాదశః సూ,క్తః

జేతా ఋషిః మధుచ్ఛందః పుత్రః ఇంద్రో దేవతా అనుష్టుప్ ఛందః

103 ఇద,ం విశ్వా' అవీవృధంత్సముద్ర వ్య' చస,ం గిరః।
ర,థీత'మం ర,థీనా,ం వాజా'నా,ం సత్పతి,ం పతి'మ్॥ 1

ఇంద్రా! రమ్ము మా స్తోమ మంత్రములను పల్కుము, పైకి మెచ్చుకొని చెప్పుము. వసురూప! ఇంద్ర మా మంత్రములతో గూడిన యజ్ఞమును వర్ధిల్లజేయుము. 4

శత్రువులను వారించు నింద్రుని ప్రశంసింప దగిన ఋగ్రూప స్తోత్రము వర్ధిల్లజేయును. పుత్రులందు మిత్రులందు వలె ఇంద్రుఁడు మాయెడ సంతసించుఁగాక. 5

మేము స్నేహమునకై ధనమునకై సామర్థ్యమునకై ఇంద్రుని ప్రార్థింతుము. అతడు దయగలవాఁడయి మాకు ధనమిచ్చుటకు సమర్థుఁడు 6

బాగుగ వివరింపఁబడి పైకి వెడలిన బాగుగ శోధింపఁబడిన కీర్తియగు గాక. అద్రి వలె స్థిరుడవైన యింద్రా! మా ప్రజ్ఞాకాంతులను దెఱచి ధనమీయుము. 7

భూమ్యాకాశములును ఉగ్రముగా నున్న నిన్ను వ్యాపింపఁజాలవు. స్వర్గమునను న్న శక్తులను జయింతువు. మాకు ప్రజ్ఞాదీప్తులనిమ్ము. 8

అన్నిటిని వినఁగల చెవులు గల నీవు మా స్తుతులను వినుము. యుక్తుడవైన నీలోనున్న ఈ నా స్తోత్రమును ఇంద్రా నీ మనస్సువ నుంచుము. 9

మా బుద్ధులను వినుచు కోర్కెల వర్షించు నిన్ను చూచుచు ఎన్నో వర్షించుచు ఎక్కువ వేనవేలిచ్చు నీ రక్షణలను ఆహ్వానింతుము. 10

ఇంద్ర! కుశికవంశ్యు! మేమిచ్చు సోమమును త్రాగుము. సంతసించుము. కొత్త ఆయువు పెంచు ఋషిని వేనవేలు చూచు వానినిగా జేయుము. 11

స్తుతింపదగిన యింద్ర! మా యీ స్తుతివాక్కులు ఎల్లెడ నిన్నుఁ జుట్టుఁగాక దీర్ఘాయువునైన నీయందు వర్ధిల్లి సేవింపఁదగి ప్రీతినిచ్చుఁగాక. 12

10 ఇది పదవ సూక్తము.

11 ఇంక పదునొకండవ సూక్తము.

ఋషి మధుచ్ఛందుని కొడుకు జేత-ఇంద్రుఁడు దేవత అనుష్టుప్ ఛందస్సు

రథికులలో శ్రేష్ఠుడును సమృద్ధులకు మంచి పతియును సముద్రము వలె వ్యాపించిన వాడునగు నింద్రుని ఎల్ల స్తుతులు వర్ధిల్లజేయుచున్నవి. 1

104 సఖ్యే త' ఇంద్ర వాజినో' మాభే'మ శవస్పతే।
త్వామభి ప్రణో'నుమో జేతా'రమప'రాజితమ్॥ 2

105 పూర్వీరింద్ర'స్య రాతయో నవి ద'స్యంత్యూతయ'॥
యదీ వాజ'స్య గోమ'తః స్తోతృభ్యో మంహతేమఘమ్॥ 3

106 పురాం భిందుర్యువా' కవిరమి'తౌజా అజాయత।
ఇంద్రో విశ్వ'స్య కర్మ'ణో ధర్తా వజ్రీ పురుష్టుత॥ 4

107 త్వంబలస్య గోమతోఽపా'వ ద్రివో బిలమ్।
త్వాందేవా అబి'భ్యుష స్తుజ్యమా'నాస ఆవిషుః॥ 5

108 తవాహం శూ'రరాతిభిః ప్రత్యాయం సింధు'మావద'స్।
ఉపా'తిష్ఠంత గిర్వణో విదుష్టే తస్య కారవ'॥ 6

109 మాయాభి'రింద్ర మాయినం త్వం శుష్ణమవా'తిరః।
విదుష్టే తస్య మేధి'రాస్తేషాం శ్రవాంసి స్యుత్తి'ర॥ 7

110 ఇంద్రమీశా'నమోజ'సాభి స్తోమా' అనూషత।
సహస్రం యస్య రాతయ' ఉతవా సంతి భూయ'సీ॥ 8

3 ఇతి తృతీయానువాకః ఏకాదశః సూక్తః

— () —

అథ ద్వాదశః సూక్తః

ఋషిః కణ్వ పుత్రో మేధాతిథిః అగ్నిర్దేవతా ఛందః గాయత్రీ

111 అగ్నిం దూతం వృ'ణీమహే హోతా'రం విశ్వవే'దసమ్।
అస్యయజ్ఞస్య సుక్రతుమ్॥ 1

112 అగ్ని మగ్నిం హవీ"మభిః సదా" హవంత విశ్పతి"మ్।
హవ్యవాహం"ం పురుప్రియమ్॥ 2

జయశీలియు అపజయమెఱుఁగని వాఁడువగు ఇంద్రుని నిన్ను (1) బలపతీ! యుద్ధములో భయపడక బలవంతులమైన మేము స్తుతించుచున్నాము. 2

స్తోతలకు ధనమును ఇచ్చుచున్నచో అవి ఆ సనాతనమైన యింద్రుని సంపదలు ఎప్పటికి క్షయము పొందవు. 3

శత్రుపురములు భేదించి అమితౌజుడై కవియై కర్మధారియై వజ్రియై యిందుఁడు జనులు మెచ్చఁగా పుట్టెను. 4

అద్రివలె స్థిరుడైన యిందా్ర! అవులతో గూడి బలములో నున్న బల రాక్షసుని గుహను బ్రవేశింపుము. సహాయులై నీకు దేవులు వచ్చెదరు. 5

శూర! ఇంద్ర! నీ దానములచేత నేను మెచ్చితిని. ప్రవహించు సింధువును నిన్ను మెచ్చుచు సేవించిరి. వాక్కులచే స్తుతింప దగినవాడవు. అట్టి నీ స్తుతి చేయువారు నీ గొప్ప ఎఱుగుదురు. 6

మాయలచే (ప్రజ్ఞలచే) నీవు మాయియైన శుష్ణాసురుని చంపితివని ప్రాజ్ఞులు ఎఱుగుదురు వారి శ్రవణ సామర్థ్యమును వర్ధిల్లజేయుము. 7

[illegible]

5 ఎవని దానములు వేనవేలున్నవో ఇంకను ఎక్కువగా నున్నవో అట్టివాడవ
8 నీవు.

ఇది

మూడవ యనువాకము. పదునొకండవ సూక్తము.

— — —

ఇంక

పన్నెండవ సూక్తము. 12

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. అగ్ని దేవత. గాయత్రి ఛందస్సు.

113 అగ్నే॑ దే॒వా ఇ॒హా వ॑హ జజ్ఞా॒నో వృ॒క్తబ॑र्हिषे।
అసి॒ హోతా॑ న॒ ఈడ్య॑॥ 3

114 తా ఉ॑శ॒తో విబో॑ధయ॒ యద॑గ్నే॒ యాసి॑ దూ॒త్య॑మ్।
దే॒వైరా స॑త్సి బ॒र्हिषि॑॥ 4

115 ఘృ॒తా॑వహ న దీదివః॒ ప్రతి॑ష్మరిష॒తో దహ।
అగ్నే॒ త్వం ర॑క్ష॒స్విన॑॥ 5

116 అ॒గ్నినా॒గ్నిః సమి॑ధ్యతే క॒విర్గృహ॑ప॒తి॑ర్యువా॑।
హ॒వ్య॒వాడ్ జు॑హ్వా॒స్యః॑॥ 6

117 క॒వి మ॒గ్ని ముప॑స్తుహి స॒త్యధ॑र्माణ మధ్వ॒రే।
[illegible] చాత॑నేమ॑॥ [illegible] 7

118 యస్త్వామ[illegible] ద॒వ మే॑ప[illegible]
తస్య॑ స్మ[illegible]

119 యో అ॒గ్ని[illegible]
తస్మై॑ పా[illegible]

120 సన॒ః పా[illegible]
ఉప॑ య[illegible]

121 స॒నః స॒[illegible]

[illegible]'గ్నే హ॒విష్ప॑తి ర్దూ॒తందే॑వ స॒పర్యతి॑।
ప్రాపి॒తా భ॑వ॥ 8

[illegible]ం దే॒వ వీ॑తయే హ॒విష్మా॑ అ॑విదా॑సతి
[illegible]వక మృళయ॥ 9

[illegible]క దీది॒వోఽగ్నే॑ దే॒వా ఇ॒హావ॑హ।
[illegible]జ్ఞం హ॒విశ్చ॑ నః॥ 10

[illegible]వ ఆభర గాయత్రిణ నవీయసా।

అగ్నీ! దర్భచావ పచదియున్న నాకై పుట్టియున్న నీవు దేవులను ఆహ్వానింపుము. నీవు మాకు స్తుతింపదగినాడవు. దేవులవాహ్వానించు వాడవు. 3

యజ్ఞము చేయగోరువారిని లేపుము. అగ్నీ నీవు దేవులకు దౌత్యము నెఱవేర్చువాఁడవు గదా. దేవులతో వచ్చి ఈ దర్భచావపైఁ గూర్చుం డుము 4

నేతి యాహుతులచేఁ బిలువఁబడుచున్నవాఁడవై ప్రకాశించుచున్నావు మా శత్రువులను దహించివేయుము అగ్నీ నీవు మాకు రక్షకుడవు. 5

ఆవహ నీ యాగ్నిచేత ఈ యజ్ఞాగ్ని మండుచున్నది. ఈ యగ్ని కాంతదర్శి, గృహపతి, యువకుడు, హోమ ద్రవ్యమును వహించువాడు, హోమములను గ్రహించు ముఖము గలవాఁడు. 6

క్రాంతదర్శియు యజ్ఞమువందు సత్యమైన ధర్మము గలిగి, ప్రకాశించు రోగములను నాశము చేయు అగ్నిని స్తుతింతుము. 7

అగ్నీ ఎవఁడు హవిస్సు లిచ్చుచు పతియై నిన్ను ఉపాసించుచున్నాడో అట్టి యజమానుని వర్ధిల్లఁజేయుము. 8

సేవించునో ఎవడు దేవుల రాకకై హవిస్సు గలవాడై అగ్నిని నిన్ను
9 వానికి పావక! సుఖము గూర్చుము.

ఆహ్వానింపుము. ఓ పావక! ప్రకాశించువాడవై మా దగ్గరకు దేవుల ఆహ్వా
10 మా యజ్ఞము దరికి వారిని రప్పింపుము.

గూడి మా అగ్నీ! క్రొత్తదైన గాయత్రి మంత్రముతో శుభకాంతితో
11 స్తుతులందుకొ. ధనమును శక్తిని ప్రసాదింపుము.

[illegible]

అథ త్రయోదశః సూక్తః ఆప్రీ నామకః

కణ్వపుత్రః మేధాతిథి ఋషి ఋగుక్తాః దేవతాః గాయత్రీ ఛందః

123 సుస'మిద్దోన, అవ'హ దేవా అ'గ్నే హవిష్మ'తే।
హోత'ః పావక, యక్షి' చ॥ 1

124 మధు'మంతం తనూనపాద్యజ్ఞం దేవే'షు నః కవే।
అద్యాకృణుహి వీతయే॥ 2

125 నరాశం స' మిహప్రియమస్మిన్యజ్ఞ ఉపహ్వయే।
మధు'జిహ్వం హవిష్కృతమ్॥ 3

126 అగ్నే'సుభత'మే రథే' దేవాం ఈ'ళిత అవ'హ।
అసి హోతా మను'ర్హితః॥ 4

127 స్తృణీత బర్హిరా' సుష గ్స్వృత వృ'ష్ఠం మనీషిణః।
యత్రా మృత'స్య చక్ష'ణమ్॥ 5

128 విశ్రే'యంతా మృతావృధో, ద్వారో' దేవీరస శ్చత'ః
అద్యా నూనం చ, యష్ట'యే॥ 6

129 నక్తోషాసా' సుపేశసాస్మిన్ యజ్ఞ ఉప' హ్వయే।
ఇదం నో, బర్హిరాసదే॥ 7

130 తా సు'జిహ్వా ఉప'హ్వయే, హోతా'రా, దేవ్యా'కవీ।
యజ్ఞంనో' యక్షతా మిమమ్॥ 8

131 ఇళా, సర'స్వతీ మహితిస్రో దేవీర్మ'యో భువ'ః।
బర్హిః సీ'దం త్వస్రిధ'ః॥ 9

132 ఇహ త్వష్టా'ర మగ్రియం విశ్వరూ'పముప' హ్వయే।
అస్మాక' మస్తు, కేవ'లః॥ 10

ఇంక

పదుమూడవ సూక్తము. ఆఫ్రీ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. ఋక్కులోనివారు దేవతలు. గాయత్రీ ఛందస్సు.

అగ్నీ! మాకై మండినవాఁడవై హవిస్సులిచ్చు యజమానికై దేవుల నిచ్చుటకు ఆహ్వానింపుము. హోతా! పావక! యజింపుము. 1

యజమానుని శరీరమందు పుట్టిన అగ్ని మధువు గల్గి దానినిగా యజ్ఞమును జేయుము. కవీ! ఇది దేవులందు రక్షణకై చేయుము. 2

నరులను అశంసించెడి ప్రియమైన యగ్నిని ఈ యజ్ఞమందు ఆహ్వానించుచున్నాను. అగ్ని మధుజిహ్వ గలవాడు హవిస్సును పొందినవాడు. 3

అగ్నీ! నీవు స్తుతింపబడి దేవులను సుఖమైన రథమందు కూర్చుండి ఆహ్వానింపుము. నీవు మంత్రములకు హితుడవు ఆహ్వానించువాడవును. 4

ఓ మనీషులారా! దర్భలు పఱవుడు. అవి ధర్మజచే మృతముచే పవిత్రమైన పృష్ఠము గలవి. ఇందు అమృత దర్శనమగును. 5

సత్యమును వర్ధిల్లజేయు దేవ ద్వారములు ఇప్పుడు యజ్ఞము చేయుటకై మూయబడక తెఱవఁబడి యుండుఁగాక. 6

నక్తమున ఉషస్సులను సురూపమైన ఈ యజ్ఞమందు ఈ నా బర్హిస్సును పొందుటకై ఆహ్వానించుచున్నాను. 7

ఈ యగ్నులు శుభజిహ్వలు గలవారు ఆహ్వానించువారు దివ్యులు క్రాంతదర్శులు అట్టివీరిని ఈ యజ్ఞమునకు పిల్తును. ఈ యజ్ఞము యజింపబడుగాక. 8

ఇళ, సరస్వతి, మహి ఈ ముగ్గురు దేవులు సుఖమునిచ్చువారయి హింసలేనివారయి మా బర్హిస్సును పొందుదురు గాక. 9

ఈ యజ్ఞమందు త్వష్టదేవుని విశ్వరూపుడైన యగ్నిని ఆహ్వానించుచున్నాను. మనకీయగ్ని ప్రధానుఁడగుఁగాక. 10

133 అవ' స్వజావనస్పతే, దేవ' దేవేభ్యో'హ,విః।
ప్రదాతు ర'స్తు చేత'నమ్॥ 11

134 స్వాహా' యజ్ఞం కృ'ణోత నేంద్రా'య, యజ్వ'నోగృ,హే।
తత్ర' దేవా ఉప'హ్వయే॥ 12

ఇతి

13 త్రయోదశః సూక్తః

— — —

14. అథ చతుర్దశ సూక్తః

కణ్వపుత్రః మేధాతిథిః ఋషిః అగ్నిర్దేవతా గాయత్రీ ఛందః

135 ఏభి'రగ్నే, దువో, గిరో, విశ్వే'భిః సోమ'పీతయే।
దేవేభి' ర్యాహి, యక్షి' చ॥ 1

136 ఆత్వా, కణ్వా' అహూషత గృణంతి' విప్ర తే,ధియ'ః।
దేవేభి' రగ్న, ఆ గ' హి॥ 2

137 ఇంద్ర,వాయూ, బృహస్పతి'ం మిత్రాగ్నిం పూషణం, భగ'మ్।
ఆదిత్యాన్మారు'తం గణమ్॥ 3

138 ప్రవో' భ్రియంత, ఇంద'వో మత్సరా మా'దయిష్ణవః।
ద్రప్సా మధ్వ' శ్చమూషదః॥ 4

139 ఈళ'తే, త్వామ'వస్యవః కణ్వా'సో వృక్త బ'ర్హిషః।
హవిష్మంతో అరంకృత'ః॥ 5

140 ఘృత పృ'ష్ఠా మనోయుజో, యేత్వా,వహ'ంతి, వహ్న'యః।
ఆ దేవాన్ సోమ' పీతయే॥ 6

141 తాన్యజ'త్రా ఋతావృధోఽగ్నే, పత్నీ'వతస్కృధి।
మధ్వ'ః సుజిహ్వపాయయ॥ 7

వనస్పతీ! దేవ! సోమమా! దేవులకై హవిస్సునిమ్ము. దాతయగు యజమానునికి ఎల్లపుడు ప్రజ్ఞానము కలుగుగాక. 11

ఇంద్రునికై యజ్ఞ యింటియందు స్వాహా (సమర్పణ) యజ్ఞమును జేయుడు. అక్కడకు దేవులను అహ్వానించును. 12

ఇది పదుమూడవ సూక్తము.

—[]—

ఇంక పదునాల్గవ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. అగ్ని దేవత. గాయత్రి ఛందస్సు

అగ్నీ! సపర్యలను గూర్చి స్తుతులను గూర్చి ఈ విశ్వే దేవులతో గూడి సోమపానమునకై రమ్ము. యజ్ఞమును గూడ గావింపుము. 1

అగ్నీ! నిన్ను మేధావులు పిలుచుచున్నారు. విప్ర! నీ బుద్ధులను మెచ్చుకొనుచున్నారు. దేవులతో గూడి మా యజ్ఞమునకు రమ్ము. 2

ఇంద్ర వాయులను బృహస్పతిని మిత్రుని అగ్నిని పూషను భగుని ఆదిత్యులను మరుద్గణమును ఆ దేవులను అహ్వానించుచున్నాను. 3

ద్రవములై మదము గూర్చుచు తృప్తినిచ్చెడి మధురమైన బిందు రూపమైన సోమరసములు మీకయి ఎక్కువగా చమసాది పాత్రలలో నిండింపఁబడియున్నవి. 4

దర్భలు పఱచి హవిస్సులు సిద్ధముచేసి అలంకరించి మేధావులు నిన్ను స్తుతించుచున్నారు. 5

నేతితోఁ దడిసి మనః పూర్తిగా ఏ గుఱ్ఱములు నిన్ను మోయుచున్నవో వానితో గూడి సోమపానము చేయుటకై రమ్ము. 6

యజ్ఞ రక్షకులై సత్యమును పోషించుచు నున్నవారిని హరి పత్నులతో గూడ దేవులను సోమరసములను త్రావింపుము. 7

142 యే యజ'త్రా, య ఈడ్యా,స్తే తే' పిబంతు జిహ్వయా'।
మధో'రగ్నే, వష'ట్కృతి॥ 8

143 ఆకీం, సూర్య'స్య రోచ,నా ద్విశ్వా'న్ దేవా ఉ'షర్బుధ'ః।
విప్రో, హోతే,హ వ'క్షతి॥ 9

144 విశ్వే'భిః సో,మ్యం మధ్వగ్న, ఇంద్రే'ణ వా,యునా'।
పిబా' మి,త్రస్య, ధామ'భిః॥ 10

145 త్వం హోతా, మను'ర్హి,తోఽగ్నే' య,జ్ఞేషు' సీదసి।
సేమం నో' అధ్వ,రం య'జ॥ 11

14 యు,క్ష్వా హ్యరు'షీ, రథే' హ,రితో' దేవ రో,హిత'ః.
తాభి'র্দ্దేవా ఇ,హా వ'హ॥ 12

ఇతి

14 చతుర్దశః సూ,క్తః

— () —

అథ

15 వ సూ,క్తః

కణ్వపుత్ర,మేధాతిథి ఋషిః ఋతవః తాస్తా దేవతాశ్చ గాయత్రీ ఛందః

147 ఇంద్ర, సోమ,ం పిబ' ఋతునాత్వా' విశ,ంత్విందవ'ః।
మ,త్స,రా స,స్తదో'కసః॥ 1

148 మరు'తః పిబ'త ఋ,తునా' వో,త్రాద్య,జ్ఞం సు'నీతన।
యూ,యంహి ష్ఠా సు'దానవః॥ 2

149 అ,యం,జ్ఞం గృ'ణీహినో, గ్నావో, నేష్ట,ః పిబ' ఋతునా'।
త్వం హి ర'త్నధా అసి'॥ 3

అగ్ని! యజ్ఞరక్షకులు స్తుతింపఁ దగినవారును అయి ఎవరున్నారో వారు నాలుకచే వషట్కారయుక్తమైన సోమరసంబును త్రాగుదురుగాక. 8

సూర్యరశ్మి తగిలి లేచి మేల్కొనిన విశ్వేదేవులను ఇక్కడికి మేధావియైన యగ్ని పిల్చుఁగాక. 9

అగ్ని! విశ్వేదేవులతోడను ఇంద్రుఁడితోడను వాయువుతోడను సూర్యతేజస్సులతో మధురమైన సోమరసమును త్రాగుము. 10

అగ్ని! నీవు ఆహ్వానకర్తవు మంత్రములకు హితుడవు యజ్ఞములందుఁ జేరి యుంటివి. అటువంటి నీవు ఈ యజ్ఞమును ఆచరింపుము. 11

గమనశీలమైన బడబలను (ఆడు గుఱ్ఱములను) రథమందు పూన్చి ఆ దేవులను ఇక్కడికి రప్పింపుము. 12

ఇది

14 వ పదునాల్గవ సూక్తము.

—()—

ఇఁక 15 పదునైదవ సూక్తము.

కణ్వపుత్రుఁడు మేధాతిథి ఋషి. ఋతువులు దేవత. గాయత్రీ ఛందః.

ఇంద్ర! ఋతుదేవునితోఁ గూడ సోమమును త్రాగుము. నిన్ను సోమరసములు చొచ్చుఁగాక. 1

మరుత్తులార! ఋతుదేవతతో గూడ సోమమానుడు. స్తోత్రమువల్ల యజ్ఞమును పవిత్రపఱచుడు. మీరు మఁచిదాతలై యున్నారు. 2

నీవు యజ్ఞము మెచ్చుకొనుము. పత్నీ సహితుఁడవై ఋతుదేవతతో గూడి సోమము త్రావుము. నీవు రత్నములను ధరించినవాఁడవు. 3

150 అగ్నే'దేవా ఇహా వ'హ సాదయా యోని'ష త్రిషు।
పరి'భూష పిబ' ఋతునా'॥ 4

151 బ్రాహ్మ'ణాది'ంద్ర రాధ'సః పిబా సోమ' మృతూ రను'।
తవేద్ధి సఖ్య మస్తృ'తమ్॥ 5

152 యువం దక్ష'ం ధృతవ్రత మిత్రా'వరుణ దూళభ'మ్।
ఋతునా' యజ్ఞమా'శాథే॥ 6

153 ద్రవిణో దా దివి'ఽసో గావ' హస్తాసో అధ్వరే।
యజ్ఞేషు' దేవ మీ'ళతే॥ 7

154 ద్రవిణో దా ద'దాతు నో వసూ'ని యాని' శృణ్విరే।
దేవేషు తా వ'నా మహే॥ 8

155 ద్రవిణో దాః పి'పీషతి జుహోత ప్రచ' తిష్ఠత।
నేష్ట్రా దృతుభి' రిష్యత॥ 9

156 యత్త్వా' తృతీయ' మృతుభి ర్దివి'షోదో యజా' మహే।
అధ' స్మానో దదిర్వ'సు॥ 10

157 అశ్వి'నా పిబ'తం మధు దీద్య'గ్నీ శుచివ్రతా।
ఋతునా' యజ్ఞవాహసా॥ 11

158 గార్హ' పత్యేన సంత్యఋతునా యజ్ఞనీరసి।
దేవాన్ దే'వయ'తే యజ॥ 12

ఇతి పంచదశః సూక్తః।

— () —

అగ్నీ! దేవులను ఆహ్వానింపుము. మూడుచోటుల అలంకరింపుము. ఋతువుతో గూడి సోమము త్రాగుము. 4

బ్రాహ్మణాచ్ఛంసి అను ఋత్విక్కును గూర్చిన చోటునుండి ఋతువులను అనుసరించి నీకే స్నేహము, బాధలేక సుఖముగా నుండును. 5

ఓ మిత్రావరుణులార! మీరు దక్షులు వ్రతము దాల్చినవారు మిమ్ము తగులఁబెట్ట శక్యముగాదు. ఋతువుతో యజ్ఞమును వ్యాపించియున్నారు. 6

ద్రవిణము దానము చేయువారై ద్రవ్యము గోరువారై (సోమరసము తీయ) రాళ్ళు పట్టుకొని హింసలేని యజ్ఞమందు దేవుని స్తుతించుచున్నారు. 7

ఏ ధనములున్నవని వింటిమో ఆ ధనములను ద్రవ్యదాత యగు అగ్ని మాకిచ్చుఁగాక. దేవులందు వానిని పొందెదము. 8

ద్రవ్యమునిచ్చు అగ్నిదేవుడు సోమరసము త్రాగగోరుచున్నాడు. ఋత్విక్కులతో హోమము చేయుడు. అగ్నిని ఋతువును బట్టి వేల్చుడు. 9

అగ్నీ! నీవు ఋతువులతోపాటు యజ్ఞదాతవు. నాలుగుసార్లు యజించుచున్నాము. మాకు ఇందుపల్ల ద్రవ్యదాతవు కమ్ము. 10

ప్రకాశించు అగ్ని గలిగి, శుచివ్రతులై యజ్ఞము వహించు అశ్వినులార ఋతువును బట్టి సోమము త్రాగుడు. 11

నీవు గృహపతివి అగుటచే యజ్ఞము నడపువాడవు. దేవకామియగు ఈ యజమానునకయి యజింపుము. 12

ఇది వదుపైదవ సూక్తము.

— () —

అథ 16 షోడశః సూక్తః।

కణ్వపుత్రో మేధాతిథిః ఋషిః ఇంద్రో దేవతా గాయత్రీ ఛందః

159 ఆత్వా'వహంతు హరయో వృష'ణ్వం సోమ'పీతయే।
ఇంద్ర'త్వా సూరచక్షసః॥ 1

160 ఇమాధానా ఘృ'తస్నవో హరీ' ఇహోప'వక్షతః।
ఇంద్ర'ం సుఖతమే రథే'॥ 2

161 ఇంద్ర'ం ప్రాతర్హ'వా మహ ఇంద్ర'ం ప్రయత్య'ధ్వరే।
ఇంద్రం సోమ'స్య పీతయే'॥ 3

162 ఉప'నః సుతమా గ'హి హరి'భిరింద్రకేశిభిః।
సుతేహి త్వా హవా'మహే॥ 4

163 సేమం నః స్తోమ మాగహ్యుపేద సుతమ్।
గౌరో నతృషితః పిబ॥ 5

164 ఇమే సోమా'న ఇంద'వః సుతాసో అధి'బర్హిషి।
తా ఇంద్ర సహ'సే పిబ॥ 6

165 అయంతే సోమో' అగ్రియో హృ'దిస్పృగ' స్తుశం త'మః।
అథా సోమ'ం సుతం పి'బ॥ 7

166 విశ్వమిత్సవ'నం సుతమింద్రో మదా'యగచ్ఛతి।
వృత్రహా సోమ' పీతయే॥ 8

167 సేమం నః కామమా వృ'ణ్ణగోభిరశ్వై'ః శతక్రతో।
స్తవా'మ త్వాస్వాధ్య'॥ 9

ఇతి షోడశః సూక్తః

— () —

16 వ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. ఇంద్రుడు దేవత. గాయత్రి ఛందస్సు.

కూరుల దృష్టివంటి దృష్టి గల గుఱ్ఱములు కామముల వర్షించు నిన్ను ఇంద్రా! సోమపానమునకై ఇక్కడకు తెచ్చుఁగాక! 1

నేయి చెమర్చుచున్న అటుకులు ఇవిగో! గుఱ్ఱములు ఇక్కడకు నిన్ను హాయి గూర్చెడి రథముపై కూర్చుండఁ బెట్టి ఇంద్రుని నిన్ను తెచ్చుచున్నవి. 2

పొద్దుటనే మేము ఇంద్రుని పిలుచుచున్నాము. నియతమైన యజ్ఞమందు ఇంద్రుని తెచ్చుచున్నాము. సోమపానమునకై ఇంద్రుని తెచ్చుచున్నాము 3

ఇంద్ర! జూలుగల గుఱ్ఱములతో ఇక్కడ మేము తీసియున్న సోమమును గూర్చి రమ్ము. తీయబడిన సోమము నిమిత్తమై ఆహ్వానించుచున్నాము. 4

అగ్ని! ఈ స్తోమమంత్రమును గూర్చి రమ్ము. ఇదిగో సోమము తీయబడినది. దప్పిక గల గౌర మృగమువలె త్రావుము. 5

ఇవిగో తీయబడిన సోమరసములు దర్భల చాపపైని ఉన్నవి, ఇంద్ర! వానిని బలముకొఱకై త్రావుము. 6

ఇదిగో సోమము అగ్రగణ్యమైనది, హృద్యమైనది, ఇది శుభముగు ర్చుగాక మఱి తీసిన ఈ సోమమును గ్రోలుము. 7

వృత్రుని జంపిన యింద్రుడు విశ్వజద్యాగమునకు తీయబడిన సోమమును గూర్చి ఆనందము కొఱకు సోమపానమునకు వెళ్ళుచున్నాడు. 8

శతక్రతూ! గోవులతోను అశ్వములతోను ఈ తీయబడిన సోమమును స్వేచ్ఛగా త్రాగుము. ధ్యానపరాయణులమై నిన్ను స్తుతించుచున్నాము. 9

ఇది పదునాఱవ సూక్తము.

—[]—

అథ సప్తదశ సూక్తః

కణ్వపుత్రో మేధాతిథిః ఋషిః ఇంద్రావరుణౌ దేవతే గాయత్రీ ఛందః

168 ఇంద్రా॒వరు॑ణయోర॒హం సమ్రా॒జో॒ రవ॒ ఆవృ॑ణే।
తా నో॑ మృ॒ళాత॒ ఈ॒దృశే॑॥ 1

169 గంతా॑రా॒ హి స్థో॒ఽవ॒స్తేహవ॒ం విప్ర॑స్య॒ మావ॑తః।
ధ॒ర్తారో॑ చర్ష॒ణీ॒నామ్॥ 2

170 అ॒నుకా॒మం త॑ర్పయేథా॒ మిం॒ద్రా॑వరుణ రా॒య ఆ।
తావా॑ నేది॑ష్ఠమీమహే॥ 3

171 యు॒వాకు॒ హి శచీ॑నాం యు॒వాకు॑ సుమతీ॒నామ్।
భూ॒యామ వాజ॒దావ్నా॑మ్॥ 4

172 ఇంద్రః॑ సహస్రి॒ దావ్నాం॑ వరుణః॒ శంస్యా॑నామ్।
క్రతు॑ర్భ వత్యు॒క్థ్య॑ః॥ 5

173 తయో॒రిదవ॑సా వ॒యం సనేమ॒ నిచ॒ ధీమహి।
స్యాదు॒త ప్ర॒రేచ॑నమ్॥ 6

174 ఇంద్రా॑వరుణ వామ॒హం హువే చి॒త్రాయ॒ రాధ॑సే।
అ॒స్మాన్త్సు జి॒గ్యుష॑స్కృతమ్॥ 7

175 ఇంద్రా॑వరుణ నూనువాం॒ సిషా॑సంతీషు ధీ॒ష్వా।
అ॒స్మభ్య॒ం శర్మ॑ యచ్ఛ॒తమ్॥

176 ప్రవా॑మశ్నోతు సుష్టు॒తిరిం॒ద్రా॑వరుణ॒ యాం హు॒వే।
యా మృధాథే సధస్తుతిమ్॥ 8

ఇతి సప్తదశః సూక్తః

— () —

ఇంక పదునేడవ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. ఇంద్రి వరుణులు దేవతలు. గాయత్రి ఛందస్సు.

నేను సమ్రాట్టులైన యింద్ర వరుణుల వృద్ధిని గోరుచున్నాను. వారు నన్నటువంటి మా వృద్ధియందు సంతోషపెట్టుదురు గాక. 1

మావంటి విప్రుల రక్షణకై వెళ్ళుచున్నవారై ఆ యింద్రా వరుణులు నరులను మమ్ము సుఖపెట్టుచు ధరింతురు గాక. 2

ఇంద్రా వరుణులార! ధనమునకై కోర్కెను అనుసరించి తృప్తి గూర్చుడు. మీ యిద్దఱ దగ్గఱగా రమ్మని యాచించుచున్నాము. 3

శక్తులకును సామర్థ్యమై సుబుద్ధులకును సమర్థమై బలప్రదులకును సమర్థ్యమై అవుదుము గాక. 4

ఇంద్రుడు వేల దానములకు వరుణుడు స్తుతులకును సంకల్పమై స్తుతింపదగినవారితో శ్రేష్ఠులై అవుదురు 5

ఆ యిద్దఱికే మాయందు వృద్ధిచేత ధ్యానింతుము. పొందిన ధనము ఇంకను ఎక్కువగా అగుఁగాక! 6

ఇంద్రా వరుణులార! మిమ్ము చిత్రమైన సంపదకొఱకు ఆహ్వానించుచున్నాము. మమ్ము బాగుగ సంపద గలవారి గా జేయుదురు గాక. 7

ఇంద్ర వరుణులార! త్వరగా మిమ్ము మా బుద్ధులు బాగుగా గోరుచు డఁగా మాకై శుభమునీయుడు 8

ఇంద్రవరుణులార! మిమ్ము మా శుభస్తోత్రము పొందుఁగాక! దానిని వృద్ధి పొందించు ఆ స్తుతి మమ్ము పొందుఁగాక. 9

ఇది పదునేడవ సూక్తము. అయిదవ అనువాకము.

—()—

అథ అష్టాదశః సూక్తః పంచమానువాకః

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి 1-5 బ్రహ్మణస్పతి 6-9 సదస్పతి దేవతే, గాయత్రి ఛందః

177 సోమానం స్వరణం కృణుహి బ్రహ్మణస్పతే।
కక్షీవంతం యఔశిజః॥ 1

178 యో రేవాన్యో అమీవహా వసువిత్పుష్టివర్ధనః।
సనః సిషక్తు యస్తురః॥ 2

179 నూనం శంసో అరరుషో ధూర్తిః ప్రణఙ్మర్త్యస్య।
రక్షా నో బ్రహ్మణస్పతే॥ 3

180 సఘా వీరో న రిష్యతి బ్రహ్మణస్పతిః।
సోమో హి సోతి మర్త్యమ్॥ 4

181 త్వం తం బ్రహ్మణస్పతే సోమ ఇదశ్చ మర్త్యమ్।
దక్షిణా పాత్వంహసః॥ 5

182 సదసస్పతిం మద్భుతం ప్రియమిన్ద్రస్య కాన్యమ్।
సనిం మేధామయాసిషమ్॥ 6

183 యస్మాదృతే న సిధ్యతి యజ్ఞో విపశ్చితశ్చన।
స ధీనాం యోగమిన్వతి॥ 7

184 అదృధ్నోతి హ విష్కృతిం ప్రాంచం కృణోత్య ధ్వరమ్।
హోత్రా దేవేషు గచ్ఛతి॥ 8

185 నరాశంసం సుధృష్టమమపశ్యం సప్రథస్తమమ్।
దివో న సద్మ మఖస్యమ్॥ 9

ఇతి అష్టాదశః సూక్తః

—[]—

ఇంక పదునెనిమిదవ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. 1-5 బ్రహ్మణస్పతి 6-9 లకు సదస్పతి దేవతలు. గాయత్రి ఛందస్సు.

బ్రహ్మణస్పతీ! ఉశిజ పుత్రుడగు కక్షీవంతుని వలె స్తోత్రము చేయు నన్ను ప్రకాశవంతునిగాఁ జేయుము 1

ఎవడు ధనవంతుడో హింసకులను జంపువాడో వసుమంతుడో పుష్టిని వర్ధిల్లజేయువాడో వాడు మమ్ము త్వరగా జేరుగాక. 2

బ్రహ్మణస్పతీ! దేవతలకు ఇష్టనివాఁడని స్తుతించుట, ధూర్తత్వము, మర్త్యులను హింసించుట ఇవి మమ్ము జేరకపోవుఁగాక. 3

ఏ మనుష్యుని ఇంద్రుడు బ్రహ్మణస్పతియు సోముడును సుఖపెట్ట త్వరపడుదురో వాడు నశింపడు. 4

బ్రహ్మణస్పతీ! నీవు వానిని రక్షింపుము. సోముడు ఇంద్రుడును దక్షిణను ఆ మనుష్యుని పాపమునుండి రక్షించుఁగాక. 5

ఉద్భుతుడై సదస్పతి దేవుని ఇంద్రునికి ప్రియమైనవానిని దాతను నేను మేధవృద్ధి పొందుటకై పొగడితిని. 6

ఏ సదస్పతి లేకుండ ప్రాజ్ఞుల యజ్ఞము సిద్ధింపదో ఆ దేవుడు మన బుద్ధుల భోగమును పొందును. 7

హవిస్సును సంపాదించుటను వృద్ధి పొందించును. బాగుగా జరగు యజ్ఞమును చేయును యజ్ఞమును ఆహ్వానించు వాక్కు దేవులను జేరును. 8

నరులను ఆశించెడి, అతిదార్ఢ్యముతోఁ గూడిన, వ్రాధితము అయిన, ఇంటి యజ్ఞమును గావించు నగ్నిని దివమునువలెఁ జూతును. 9

ఇది పదునెనిమిదవ సూక్తము.

— () —

అథ ఏకోన వింశతిః సూక్తః పంచమానువాకః

కణ్వపుత్రో మేధాతిథి ఋషిః అగ్ని వాయూ-దేవతే గాయత్రీ ఛందః

186 ప్రతి త్యం చారు మధ్వరం గోపీథాయ ప్రహూయసే।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 1

187 న హి దేవో న మర్త్యో మహస్తవ క్రతుం పరః।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 2

188 యే మహో రజసో విదుర్విశ్వే దేవాసో అద్రుహః।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 3

189 య ఉగ్రా అర్కమానృచు రనాధృష్టాస ఓజసా।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 4

190 యే శుభ్రా ఘోరవర్పసః సుక్షత్రాసో రిశాదసః।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 5

191 యేనాక స్యాధి రోచనే దివి దేవాస ఆసతే।
మరుద్భిః రగ్న ఆ గహి 6

192 య ఈంఖయంతి పర్వతాన్ తిరః సముద్రమర్ణవమ్।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 7

193 ఆయేతన్వంతి రశ్మిభిః స్తిరః సముద్ర మోజసా।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 8

194 అభిత్వా పూర్వపీతయే సృజామి సోమ్యం మధు।
మరుద్భిః రగ్న ఆ గహి॥ 9

ఇతి ఏకోన వింశతిః సూక్తః
ప్రథమాష్టకే ప్రథమోఽధ్యాయః
సమాప్తః

ఇంక పందొమ్మిదవ సూక్తము – అయిదవ యనువాకము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. అగ్నివాయువులు దేవతలు. గాయత్రి ఛందస్సు.

ఓ అగ్నిదేవ! అందమైన యజ్ఞమునను సరించి సోమరసపానమునకై ఆహ్వానింపఁబడుచున్నావు. మరుత్తులతోఁ గూడి రమ్ము. 1

దేవతలుగాని మర్త్యులుగాని నీ యాజ్ఞను దాటఁజాలరు. అగ్నీ! నీవు మరుత్తులతోఁ గూడి రమ్ము. 2

ద్రోహము తలపెట్టని విశ్వేదేవులు రజస్సును తమస్సును గూర్చి ఎఱుఁగుదురు. అగ్నీ! నీవు మరుత్తులతో రమ్ము. 3

ఎవరు ఉగ్రులై ఓజస్సుచే ఎదురింపరాక రజస్తమో లోకదర్శనము చేయుదురో అట్టి మరుత్తులతోఁ గూడి రమ్ము 4

అగ్నీ! ఎవరు శుద్ధులై ఘోరరూపము గలిగి సుక్షత్రులై హింసకులను భక్షింతురో అట్టి మరుత్తులతోడఁ గూడి రమ్ము. 5

ఎవరు నాకముపైని ప్రకాశించు దివమునందు దేవులై యుండిరో అట్టి మరుత్తులతో రమ్ము. 6

ఎవరు పర్వతములను కదల్చివేయుదురో జలపూర్ణ సముద్రమును ఓజస్సుచే క్షోభపెట్టగలరో అట్టి మరుత్తులతో రమ్ము. 7

అగ్నీ! ఎవరు కిరణాలతో వ్యాపింతురో ఎవరు సముద్రమును ఓజస్సుచే తిరస్కరింపఁగలరో అట్టి మరుత్తులతో రమ్ము. 8

ఓ దేవా త్యాగులకై సోమరసాలు తీసి యుంచితిని. అగ్నీ! నీవు మరుత్తులతోఁ గూడి రమ్ము. 9

ఇది పందొమ్మిదవ సూక్తము.

రెండవ అష్టకమున మొదటి అధ్యాయము సమాప్తము.

— () —

అథ

ప్రథమాష్టకే ద్వితీయోఽధ్యాయః

వింశః అష్టర్చః సూక్తః ఋషి ఛందసీ పూర్వవత్ ఋభుః దేవతా।

పంచమోఽనువాకః।

ఋభవో హినతాః। తపసాదేవత్వం ప్రాప్తాః

195 అయం దేవాయ జన్మనే స్తోమో విప్రేభిరాసయా।
అకారి రత్నధాతమః॥ 1

196 య ఇంద్రాయ వచోయుజా తక్షు ర్మనసా హరీ।
శమీభిర్యజ్ఞమాశత॥ 2

197 తక్ష న్నాసత్యాభ్యాం పరిజ్మానం సుఖం రథమ్।
తక్షంధేనుం సబర ఘ్నాం॥ 3

198 యువానా పితరా పునః సత్యమంత్రా ఋజూయవః।
ఋభవో విష్ట్యక్రత॥ 4

199 సం వో మదాసో అగ్మతేంద్రేణ చమసర్వతా।
ఆదిత్యేభిశ్చ రాజభిః॥ 5

200 ఋతత్యం చమసం నవం త్వష్టుర్దేవస్య నిష్కృతమ్।
అకర్త చతురః పునః॥ 6

201 తే నో రత్నాని దత్తన త్రిరా సాప్తాని సున్వతే।
ఏకమేకం సుశస్తిభిః॥ 7

202 అధారయంత వహ్నయోఽభజంత సుకృత్యయా।
[illegible]

ఇంక

మొదటి యష్టకమున రెండవ అధ్యాయము.

20. ఎనిమిది ఋక్కులు గల సూక్తము. ఋషి ఛందస్సులు వెనుకవలె. ఋభువు దేవత

అయిదవ యనువాకము.

ఋభువులు నరులు. తపస్సుచేసి దేవత్వమును పొందిరి.

ఈ స్తోమ మంత్రము దేవత్వజన్మ పొందిన ఋభుదేవునికై మేధావులు స్వయముగా తమ ముఖములతో స్తుతించిరి. ఈ మంత్రము ఎక్కువగ రత్నములను ధరించినది. 1

ఎవరు-చెప్పిన మాట ప్రకారము నడచు గుణములతో వ్యాప్తి పొందిరో మనసు గ్రహించి నడచు గుణములున్నవారో వారు శమీపాత్రలచే యజ్ఞమాచరించిరి. 2

ఆ ఋభుదేవతలు అశ్వినీ దేవతలకై వేగముగ పోవుచు సుఖముగూర్చు రథముగూర్చిరి. అమృతక్షీరమిచ్చు ధేనువులను గూడ గూర్చిరి. 3

వారు తల్లిదండ్రుల యువకులనుగాఁజేసి సత్యమైన మంత్రము గలవారైరి. తమ్ము ఋజువైనవారినిగా జేసికొనిరి. వారు ఎక్కువ వ్యాప్తిని పొందిరి. 4

ఓ ఋభువులార! మీ మదకర రసములు మరుత్తులుగ ఇంద్రునితోను రాజులైన ఆదిత్యులతోను గలిసియున్నవి. 5

వారు మఱియు ఆచమనపాత్రను తష్టృదేవునికి మరల నాలుగు విధములుగ (: అన్నమయ 2 ప్రాణమయ 3 మనోమయ 4 కారణమయములుగ జేసిరి. 6

అట్టి మీరు మూడు ఏళ్ళ (3×7=21) గుఱించిన యిరువదియొక్కటి మూడుపాక యజ్ఞములు మూడు హవిర్యజ్ఞములు. మూడు సోమయజ్ఞములను చేసిన యజమానునికి ప్రత్యేకముగా మాకు యజ్ఞ రత్నములను ధరింపుడు. 7

ఓ ఋభువులార! మీరు వహించి సత్కృత్యములుగా దేవులందు యజ్ఞ భాగమును ధరించిరి. విభజించిరి కూడ. 8

ఇది ఇరువది సూక్తము.

అథ ఏకవింశః సూక్తః

కణ్వపుత్రో మేధాతిథిః ఋషిః ఇంద్రాగ్నీ దేవతే గాయత్రీ ఛందః

203 ఇహేంద్రాగ్నీ ఉప హ్వయే తయోరిదిహ స్తోమం జుషేథామిమం సోమపీతయే॥ 1

204 తాయజ్జేషు ప్రశంసతేంద్రాగ్నీ శుంభతా నరః। తా గాయత్రేషు గాయత॥ 2

205 తా మిత్రస్య ప్రశస్తయ ఇంద్రాగ్నీ తా హవామహే। సోమపా సోమపీతయే॥ 3

206 ఉగ్రా సంతా హవామహ ఉపేదం సవనం సుతమ్। ఇంద్రాగ్నీ ఏహ గచ్ఛతమ్॥ 4

207 తామహ తా వనస్పతీ ఇంద్రాగ్నీ రక్షతో జనాన్। అప్రవీతా పురేతనా॥ 5

208 తేన సత్యేన జాగృత మధి ప్రచేతునే సచా। ఇంద్రాగ్నీ శర్మ యచ్ఛతమ్॥ 6

ఇతి

ఏకవింశః సూక్తః

ఇంక

ఇరువది యొకటవ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి. ఇంద్రాగ్నులు దేవతలు. గాయత్రి ఛందస్సు.

ఇంద్రాగ్నులను ఆహ్వానించుచున్నాను. వారి స్తోత్ర మంత్రమునే పలుకఁ గోరుచున్నాను. ఎక్కువ సోమపానశీలురగు వారు సోమరసము త్రావుదురు గాక. 1

ఓ వీరులార! మీరు శోభ కలవారు యజ్ఞములందు ఆ ఇంద్రాగ్నులను ప్రశంసింపుడు. వారిని గాయత్రి మంత్రము అందు గానము చేయుడు. 2

మిత్రప్రశస్తికై ఆ యింద్రాగ్నులను ఆహ్వానించుచున్నాను. సోమపానశీలురగువారిని సోమపానముకై పిలుతుము. 3

వారు ఉగ్రులును సత్పురుషులును. వారిని ఈ యజ్ఞమును గూర్చి పిలుతును. ఇంద్రాగ్నులార! ఇక్కడకు రండు. 4

ఆ యింద్రాగ్నులు గొప్పవారు, నదనస్పతులు యజ్ఞ గృహమునకు పతులు. ఓ యింద్రాగ్నులార మీరు రాక్షసులను హతులుగాను సంతతి లేనివారినిగాను జేయుదురు గాక. 5

ఆ సత్యముచేత ఉత్కృష్ట చైతన్యమునందు మేల్కొందురు గాక. ఇంద్రాగ్నులార! మీరు మాకు సుఖము గూర్చుడు. 6

ఇది ఇరువది యొకటవ సూక్తము.

—()—

౨౨ సూక్తః అశ్వినీ-దేవతే

కణ్వపుత్రో మేధాతిథిః ఋషిః 1-4 అశ్వినీ 5-8 సూర్య; 9-10 అగ్ని; 12-ఇంద్రాణీ, వరుణానీ అగ్నాయీ 11-14 భూమ్యంతిరిక్షే, 1 వసుధివ 16-20 21 విష్ణుః గాయత్రీ ఛందః

208 ప్రాతర్యుజా విబోధయాశ్వినా వేహ గచ్ఛతామ్।
అస్య సోమస్య పీతయే॥ 1

210 యా సురథా రథీతమోభా దేవా దివి స్పృశా
అశ్వినా తా హవామహే॥ 2

211 యా వాం కశా మధుమత్యశ్వినా సూనృతావతీ।
తయా యజ్ఞం మిమిక్షతమ్॥ 3

212 న హి వామస్తి దూరకేయత్రా రథేన గచ్ఛతః।
అశ్వినా సోమినో గృహమ్॥ 4

213 హిరణ్యపాణిమూతయే సవితార ముపహ్వయే।
సచేత్తా దేవతా పదమ్॥ 5

214 అపాంనపాతమవసే సవితారముపస్తుహి।
తస్య వ్రతాన్యశ్మసి॥ 6

215 విభక్తారం హవామహే వసోశ్చిత్రస్య రాధసః।
సవితారం నృచక్షసమ్॥ 7

216 సఖాయ ఆనిషీదత సవితాస్తోమ్యోనుసః।
దాతా రాధాంసి శుంభతి॥ 8

217 అగ్నేపత్నీరిహా వహ దేవానాముశతీ రుప।
త్వష్టారం సోమపీతయే॥ 9

218 ఆ గ్నా అగ్న ఇహవసే హోత్రాంయవిష్ఠ భారతీమ్।
వరూత్రీం ధిషణాం వహ॥ 10

22 ఇంక ఇరువది రెండవ సూక్తము.

కణ్వపుత్రుడు మేధాతిథి ఋషి 1-4 అశ్వినులు 5-8 సూర్యుడు 9-10 అగ్ని 12 ఇంద్రాణీ వరుణానీ అగ్నాయి 11-14 భూమి అంతరిక్షము. 15 భూమి 16-21 విష్ణువు గాయత్రి ఛందస్సు.

ఉదయముననే కలిసియున్న అశ్వినులను మేల్కొలుపుము. ఈ సోమరసమును త్రాగుటకై ఆ అశ్వినులు ఇక్కడకు వత్తురు గాక. 1

మంచి రథము గలవారై అతిరథులై యే అశ్వినులు దివమున నుండిరో వారినిక్కడకు ఆహ్వానించుచున్నాను. 2

ఓ అశ్వినులార! మీ మధురవాక్కు కొరడావంటిది. సత్యముతోఁ గూడినది. దానిచే యజ్ఞమును అర్ధ్రము చేయుడు. 3

ఓ అశ్వినులార! రథమెక్కి ఎక్కడకుఁ బోవుచున్నారో అది సోమరసముఁగల యజమానుని గృహము గదా. అది ఎంతో దూరాన లేదు. 4

బంగారు కరములు గల సూర్యుని మా రక్షకై యాహ్వానించుచున్నాము. అతడు చైతన్యదాత. సర్వదేవతా పదమైనవాడును. 5

నీళ్ళలో పుట్టిన సూర్యుని మా రక్షణకై స్తుతింపుము. ఆ సూర్యుని వ్రతములను గోరుచున్నాము. 6

చిత్రమైన సమృద్ధి గల ధనమును విభజించునట్టి, మనుష్యులను చూచు సూర్యుని ఆహ్వానించుచున్నాము. 7

ఓ సఖులార! వచ్చి కూర్చుండుడు. స్తోమ మంత్రముల కర్తయైన దాతయైన సవిత సూర్యుడు మనకు ధనములను ప్రకాశింపజేయును. 8

అగ్నీ! దేవ యజ్ఞమును గోరుచున్న పత్నులను త్వష్టను సోమపానమునకై ఇక్కడకు ఆహ్వానింపుము. 9

అగ్నీ! యువక! ఆహ్వానించునట్టియు వరించునట్టియు ప్రజ్ఞారూపురాండ్రైన నీ భార్యలను రక్షణకై ఆహ్వానింపుము. 10

219 అ॒భినో॑ దే॒వీ రప॑సామ॒హః శర్మ॑ దా॒ నృ॒పత్నీ॑ః।
అచ్ఛి॑న్నపత్రాః సచంతామ్॥ 11

220 ఇ॒హేంద్రా॑ణీముప॑హ్వయే వరుణా॒నీం స్వ॒స్తయే॑।
అ॒గ్నాయీ॒ం సోమ॑పీతయే॥ 12

221 మ॒హి ద్యౌః పృ॑థి॒వీ చన ఇమం యజ్ఞం మి॑మిక్షతామ్।
పి॒పృ॒తాం నో భరీ॑మభిః॥ 13

222 తయో॒రిద్ఘృ॒తవత్పయో॒ విప్రా॑ రిహంతి ధీ॒తిభి॑ః।
గ॒ంధ॒ర్వస్య॑ ధ్రు॒వే ప॒దే॥ 14

223 స్యో॒నా పృ॑థివి భవానృక్ష॒రా నि॒వేశ॑నీ।
యచ్చా॑ నః శర్మ॑ స॒ప్రథః॥ 15

224 అతో॑ దే॒వా అ॑వంతు నో॒యతో॒ విష్ణు॑ర్విచక్ర॒మే।
పృ॒థి॒వ్యా స॒ప్త ధామ॑భిః॥ 16

225 ఇ॒దం విష్ణు॒ర్విచ॑క్రమే త్రే॒ధా నిద॑ధే ప॒దమ్।
సమూ॑ఢమస్యపాం సు॒రే॥ 17

226 త్రీణి॑ప॒దా విచ॑క్రమే॒ విష్ణు॑ర్గో॒పా అదా॑భ్యః।
అతో॒ ధర్మా॑ణి ధా॒రయ॑న్॥ 18

227 విష్ణో॒ః కర్మా॑ణి పశ్యత॒ యతో॑ వ్ర॒తాని॑ పస్ప॒శే।
ఇంద్ర॑స్య యుజ్య॒ః సఖా॑॥ 19

228 తద్విష్ణో॑ః పర॒మం ప॒దం సదా॑ పశ్యంతి సూ॒ర॑యః।
ది॒వీ॑వ॒ చక్షు॒రా త॑తమ్॥ 20

229 తద్విప్రా॑సో విప॒న్య వో॑ జాగృ॒వాం స॒ః సమి॑ంధతే।
విష్ణో॒ర్యత్ప॑ర॒మం ప॒దమ్॥ 21

ఇతి ద్వావింశః సూక్తః

— () —

గొప్ప రక్షణతో సుఖముతో మమ్ము నరులను పాలించుచు పక్షములు తెగని దేవపత్నులు సేవింత్రు గాక! 11

ఇక్కడ శుభమునకై ఇంద్రుని భార్యను వరుణుని భార్యను అగ్ని భార్యను సోమపానము చేయ నాహ్వానింతుము. 12

గొప్పదైన దివము భూమియు ఈ యజ్ఞమును రసాలతో తడుపుదురు గాక. వీరు మమ్ము సమృద్ధులతో నింపుదురు గాక. 13

ఆ భూమ్యాకాశముల సారమైన రసమునే విప్రులు నేతిని వలె ప్రీతితో ధ్రువమైన గంధర్వ పదమందు ఆస్వాదింతురు గాక. 14

సుఖకరియైన యో భూదేవతా! నిష్కంటకమైన గృహమవు. విస్తారముగా మాకు సుఖము నిమ్ము. 15

ఎందుండి విష్ణువు విక్రమించెనో అక్కడనుండి భూమియొక్క ఏడు స్థానములనుండి సర్వదేవతలు మమ్ము రక్షింతురు గాక! 16

ఈ ప్రదేశమున విష్ణువు విక్రమించెను. తన పాదమును మూడు విధములుగా (భూమి అంతరిక్షము ఆకాశము) చక్కగా మంచెను. ధూళి [illegible] 17

[illegible] మూడుచోట్ల విక్రమించెను. [illegible]నున్నాడు. 18

[illegible]దనుండియె సృష్టికార్యములను [illegible]న స్నేహితుడు. 19

[illegible]పుడు సూరులు ఆ విష్ణుదేవుని 20

రక్షకుడును శిష్టులను అణచని విష్ణువ[illegible] అతడీ లోకమునుండి ధర్మములను ధరించుచ[illegible]

విష్ణుదేవుని కర్మలు చూడుడు. ఇక్క[illegible] సృజించెను. అతడు ఇంద్రునికి యోగ్యుడై[illegible]

అంతట వ్యాపించిన చక్షువువలె ఎ[illegible] పరమ పదమును చూతురు.

అథ త్రయోవింశః సూక్తః

కణ్వపుత్రో మేధాతిథిః ఋషిః వాయుర్దేవతా 2-3 ఇంద్రవాయూ 4-6 మిత్రావరుణౌ 7-9 మరుద్గణ విశిష్ట ఇంద్రః 10-12 విశ్వేదేవాః 13-15 పూషా 11-22 ఉదక దేవతా 23-24 అగ్నిః 1-18, 21 గాయత్రీ ఛందః 19 ఉష్ణిక్ 20-22-24 అనుష్టుప్

230 తీవ్రాః సోమా'స ఆగ'హ్యా, శీర్వ'ంతః సుతా ఇమే।
వాయో తాన్ ప్రస్థి'తాన్ పిబ॥ 1

231 ఉభా దేవా దివ, స్పృశే'ంద్రవాయూ హ'వామహే।
అస్య సోమ'స్య పీతయే॥ 2

232 ఇంద్రవాయూ మ'నోజువా, విప్రా' హవంత ఊతయే'।
సహస్రాక్షా ధియస్పతీ'॥ 3

233 మిత్రం వయం హ'వామహే, వ'రుణం సోమ'పీతయే।
జజ్ఞానా పూత దక్షసా॥ 4

234 ఋ'తేన యావృతా, వృధా' వృతస్య, జ్యోతి'షస్పతీ'।
తా మిత్రావరు'ణా హువే॥ 5

235 వరు'ణః ప్రావితా భు'వన్మిత్రో విశ్వా'భిరూతిభి'ః।
కరతాం నః సురాధసః॥ 6

236 మరుత్వ'ంతం హవామహ, ఇంద్రమా సోమ'పీతయే।
సజూర్గణే'న తృంపతు॥ 7

237 ఇంద్ర'జ్యేష్ఠా, మరు'ద్గణా దేవా'సః పూష'రాతయః।
విశ్వే, మమ' శ్రుతా, హవ'మ్॥ 8

ఇంక

23 ఇరువది మూడవ సూక్తము.

ఋషి కణ్వపుత్రుడగు మేధాతిథి. 1కి వాయువు దేవ. 2-3 లకు ఇంద్ర వాయువులు దేవతలు. 4-6 లకు మిత్రావరుణులు. 7-9 లకు మరుద్గణముతో గూడిన యింద్రుడు. 10-12 లకు విశ్వేదేవులు. 13-15 లకు పూష్ణుడు. 16-22 ఉదకము దేవత. 23-24 అగ్ని దేవత. 2-18. 22 లకు గాయత్రి ఛందస్సు. 19కి ఉష్ణిక్కు 20-21. 24 అనుష్టుప్పు ఛందస్సు.

తర్పణశీలములైన సోమరసాలివిగో. దధి మిశ్రిత పాయసములు తీయబడినవి. ఓ వాయూ! అవి నీ వైపుగా బయలుదేఱుచున్నవి. వానిని గ్రోలుము. 1

దివమును స్పృశించు ఆ యుభయులు ఇంద్ర వాయువులను ఈ సోమరసము యొక్క పానమునకై ఆహ్వానించుచున్నాము. 2

ఆ యింద్ర వాయువులు మనోబలముతో గూడినవారు సహస్రాక్షులు బుద్ధికి పతులు వారిని మేధావులు ఆహ్వానించుచున్నారు. 3

మేము మిత్రుని (సూర్యుని) వరుణుని సోమపానమునకై ఆహ్వా నించుచున్నాము. వారు ఈ సోమరసముకొఱకు పుట్టినవారు. పవిత్రులు దక్షులును. 4

ఎవరు సత్యముచే వర్ధిల్లి వారో సత్యరూప జ్యోతిస్సులకు ప్రభువులో అట్టి మిత్రావరుణులను ఆహ్వానించుచున్నాము. 5

వరుణుడు మిగుల రక్షకుడగుగాక. సమస్త సమృద్ధులతో సూర్యుడు మిత్రుడగు గాక. ఆ యిద్దఱు మమ్ము శుభమైన ధనములు గలవారిని

238 హ॒త వృ॒త్రం సు॑దానవ॒ ఇంద్రే॑ణ॒ సహ॑సాయు॒జా।
మాను॑ దు॒ఃశంస॑ ఈశత॥ 9

239 విశ్వా॑న్ దే॒వాన్ హ॑వామహే మ॒రుత॑ః సోమ॑పీతయే।
ఉగ్రాహి పృశ్ని॒మాత॑ర॥ 10

240 జయ॑తామివ తన్య॒తుర్మ॒రుతా॑మేతి ధృష్ణు॒యా।
యచ్ఛుభ॑ం యా॒థ నా॑ నరః॥ 11

241 హ॒స్కా॒రా ద్వి॒ద్యుత॒స్పర్యతో॑ జా॒తా అ॑వంతు నః।
మ॒రుతో॑ మృ॒ళయం తు నః॥ 12

242 ఆపూ॑షశ్చి॒త్ర బ॑ర్హిష॒మాము॑ణే ధ॒రుణ॑ం ది॒వః।
ఆజా॑ న॒ష్టం యథా॑ ప॒శుమ్॥ 13

243 పూ॒షా రాజా॑న మాము॑తి కప॑గు॒ర్హ్వం గుహా॑హి॒తమ్।
అవి॑ంద శ్చి॒త్ర బ॑ర్హిషమ్॥ 14

244 ఉ॒తో సమహ్య॒మింది॑భిః షడ్యు॒క్తా అ॑ను॒సేషి॑ధత్
గోభి॒ర్యవ॒ం న చ॑ర్కృషత్॥ 15

245 అ॒ంబయో॑ యం॒త్య ధ్వ॑భిర్జా॒మయో॑ అధ్వరీయ॒తామ్।
పృంచ॒తీర్మధు॑నా॒ పయః॑॥ 16

246 అ॒మూర్యా ఉప॒సూర్యే॒ యాభి॑ర్వా॒ సూర్య॑ః స॒హ।
తాసో॑ హిన్వం త్వధ్వ॒రమ్॥ 17

247 అ॒పోదే॒వీరుప॑హ్వయే॒ యత్ర॒గావ॒ః పిబ॑ంతి నః।
సింధు॑భ్యః॒ కర్త్వ॑ం హ॒విః॥ 18

248 అప్వ్వ॑ంతర॒మృత॑ మ॒ప్సు భే॑ష॒జ మ॒పాము॒త ప్రశ॑స్తయే।
దేవా॒ భవ॑త వా॒జిన॑ః॥ 19

సుదాతలార! ఓజస్సుగల యుక్తుఁడైన ఇంద్రునితోఁ గూడిన వారై వృత్రుని జంపుఁడు. మమ్ము ఆ దుష్టుడు జయింప సమర్థుడు గాకపోవు గాక. 9

విశ్వే దేవులను మరుత్తులను సోమ పానమునకయి ఆహ్వానించు చున్నాము. వారు శత్రులకు ఉగ్రులు. భూమికిఁ దల్లులువంటివారు. 10

నరులార! జయించువారి జయజయ ధ్వనివలె మరుత్తుల ధ్వని ఉత్సాహము గలదై వచ్చుచున్నది. అప్పుడు మీరు శుభ యజ్ఞమును పొందుడు. 11

మరుత్తులార! మిగుల ప్రకాశించుచు ద్యుతుల జిమ్ముచు ఈ స్థానము నుండి అంతట పుట్టి మమ్ము రక్షింపుడు. మమ్ము సుఖపెట్టుడు. 12

అంతటఁ గిరణములు గల ఓ పూష! సూర్య! చిత్రాసనమునందున్న సోముని పోయిన పశువును గనుగొన్నట్లు కనుగొనుము. 13

అంతటఁ గిరణములు గల సూర్యుడు మిగుల గూఢముగా గుహయం దున్న చిత్రాసనమున గల సోముని చంద్రుని బాగుగ జూచెను. 14

ఆ పూష నా కొఱకు సోమరసములతో ఆరు ఋతువులను అనుక్రమ ముగా సాధించుచు కర్షకుడు ఎడ్లద్వారా యవలు పొందినట్లు పొందెను. 15

తల్లులవంటి చెల్లెళ్ళవంటి నీళ్ళు మధుర రసముతోఁ గూడినవై యజ్ఞ ములు చేయు మాకై మార్గమందు క్షీరములను గూర్చుఁగాక. 16

ఏ ఈ నీళ్ళు సూర్యుని దగ్గర ఉన్నవో వేనిలోఁ గూడ సూర్యుఁడు ఉన్నాడో ఆవి మా యజ్ఞమును సంతోషపెట్టుఁగాక! 17

ఏ దు గోవులు త్రావుచున్నవో ఆ దివ్య జలములను ఆహ్వానించు చున్నాను. సింధువుల నుఁడి హవిస్సు కూర్చఁదగి యున్నది. 18

నీళ్ళలో అమృతము ఉన్నది. నీళ్ళలో మందు ఉన్నది. మఱి నీళ్ళ ప్రశస్తికయి దేవులార! సమర్థులు కండు. 19

249 అ॒ప్సు మే॒ సోమో॑ అబ్రవీద॒ంతర్విశ్వా॑ని భేష॒జా।
అ॒గ్నిం చ॑ విశ్వశం॒భువ॒ మాప॑శ్చ విశ్వభే॑షజీః॥ 20

250 అప॑ః పృణీ॒త భే॑ష॒జం వరూ॑థం త॒న్వే॒ మమ॑।
జ్యోక్చ॒ సూర్య॑ం దృ॒శే॥ 21

251 ఇ॒దమా॑పః ప్ర॒వ॑హత॒ యత్కించ॑ దురి॒తం మయి॑।
యద్వా॒హ మ॑భిదు॒ద్రోహ॒ యద్వా॑ శే॒పఉ॒తానృ॑తమ్॥ 22

252 ఆపో॑ అ॒ద్యాన్వ॑చారిషం॒ రసే॑ న॒ సమ॑గస్మహి।
పయ॑స్వానగ్న॒ ఆ గ॑హి॒ తం మా॒ సం సృ॑జ॒ వర్చసా॑॥ 23

253 సం మా॑గ్నే॒ వ॑র্চసా సృజ॒ సంప్ర॒జయా॒ సమాయు॑షా।
విద్యు॑র্మే॑ అస్య॒దేవా॒ ఇంద్రో॑ విద్యా॒త్సహ ఋషి॑భిః॥ 24

ఇతి

ప్రథమ మండలే పంచమోఽనువాకః త్రయో వింశతి సూక్తః

— () —

అథ షష్ఠోఽనువాకః

చతుర్వింశః సూక్తః

అజీగర్త పుత్రః శునశ్శేపుడు (మంచి కాంతి కలవాడు) ఋషి 18 ప్రజాపతి ర్దేవతా 1 అగ్నిః 3-5 సవితా 6-15 వరుణః 1, 2, 6, 15 త్రిష్టుప్ ఛందః 3, 5 గాయత్రీ

254 కస్య॑నూనం కతమస్యా॒ మృతా॑నాం॒
మనా॑మహే॒ చారు॑దే॒వస్య॒ నామ।
కోనో॑ మ॒హ్యా అది॑తయే॒ పున॑র্দాత్పి॒తర॑ం చ
దృ॒శేయ॑ం మా॒తర॑ంచ॥ 1

255 అ॒గ్నేర్వ॒యం ప్రథమస్యా॒ మృతా॑నాం॒ మనా॑మహే॒
చారు॑ దే॒వస్య నామ।
స నో॑మ॒హ్యా అది॑తయే॒ పునర্দాత్పి॒తర॑ం చ
దృ॒శేయ॑ం మా॒తర॑ం చ॥ 2

నీళ్ళలో అన్ని మందులున్నవని, అగ్ని విశ్వమునకు శుభము కూర్చు వాఁడని సోముఁడు నాకై చెప్పెను. నీళ్ళు అన్నిటికి మందులె. 20

జలములార! నా శరీరమునకు కవచంబును వలె మందును నింపుడు. చిరకాలము సూర్యుని దర్శించుటకు నా బుద్ధులు పనిచేయుఁ గాక. 21

ఓ జలములార! నాయం దేకొంచమైనను పాపమున్నదో దానిని క్షాళించివేయుఁడు. లేక ఏ ద్రోహము నేను చేసితినో అనృతమాడితినో దానిని జలములార! పోగొట్టుఁడు. 22

ఇప్పుడు నేను జలములను పొందితిని. ఆ రసముతోఁ గలిసికొంటిని. పయస్సులు గల అగ్నిదేవా! సత్సంతానముతో దీర్ఘాయువుతో నన్నుఁ గూర్చుము. 23

అగ్నీ! నన్ను వర్చస్సుతోఁ గూర్చుము. సంతానముతో దీర్ఘాయువుతో కూర్చుము. దీనిని ఇంద్రుడు లెఱుఁగుదురు. ఋషులతోఁ గూడ ఇంద్రుడెఱుగును గాక! 24

ఇది

మొదటి మండలమున అయిదవ అనువాకము.

ఇర్వది మూఁడవ సూక్తము.

—()—

ఇంక ఆరవ అనువాకము.

ఇరువది నాల్గవ సూక్తము.

అదీగర్తుని పుత్రుడు తనశ్శేపుఁడు (మంచి కాంతి గలవాడని వ్యుత్పత్తి) ఋషి, 1 కి ప్రజాపతి దేవత 2 కి అగ్ని 3-5 లకు సవిత 6-15 లకు వరుణుడు. 1, 2, 6, 15 త్రిష్టుప్ ఛందస్సు. 3-5 లకు గాయత్రి.

అమర్త్యులలో ఎవని ఎట్టి దేవుని అందమైన నామమును జపింతుమో, ఏ దేవుడు నాకు బుద్ధి దేవుల తల్లి అదితికై ఇచ్చునో దానిచే తల్లి దండ్రులను జూతుము! 1

సవితృదేవా! రక్షకా! మేము దేవులలో మొదటివాడైన దేవుడైన నీ అందమైన నామము జపింతుము. వరింపదగినవారికి ఈశుడైన నిన్ను మా యుచితమైన భాగమును యాచించుచు చూచుచున్నాము. 2

256 అభిత్వా' దేవ సవితరీశా'నం వార్యా'ణాం। (వారీణాం)
నదా'వన్భాగ మీ'మహే॥ 3

257 యశ్చిద్ధి త' ఇత్థా భగః శశమా'నః పురా నిదః।
అద్వేషో హస్త'యోర్దధే॥ 4

258 భగ'భక్తస్య తేవయ ముద'శేమ తవా వసా।
మూర్ధాన'ం రాయ ఆరభే'॥ 5

259 నహితే' క్షత్రం న సహో' న మన్యు'ం వయ'శ్చనామీ
వతయ'ంత ఆపః।
నేమా ఆపో' అనిమిషం చ'రంతీర్న యేవాతస్య అదీనంత్యబ్దమ్॥ 6

260 అబుధ్నే రాజా' వరు'ణోవన'స్యోర్ధ్వం స్తూ'పం దదతేపూతద'క్షః।
నీచీనా' స్థురుపరి' బుధ్నఏ'షామస్మే అంతర్నిహితా
కేవవ'ః స్యుః॥ 7

261 ఉరుంహి రాజా' వరుణశ్చకార సూర్యా'య పంథామన్వేతవ
అపదే' పాదా' ప్రతి'ధాతవేఽకరుతా వ'వక్రా
హృ'దయా' విధ'శ్చిత్॥ 8

262 శతంతే' రాజన్ భిషజ'ః సహస్ర' మురీ'వం గ'భీరా సు'మతిష్టే'
అస్తు బాధ'స్వ దూరే నిర్ఋ'తిం పరాచైః కృతం చిదేనః
ప్రము'ముగ్ధ్యస్మత్॥ 9

263 అమీ యఋషీ' నిహి'తాస ఉచ్చా నక్తం
దదృశ్రే కుహ' చిద్దివే'యుః।
అదబ్ధాని వరు'ణస్య వ్రతాని' విచాక' శచ్చంద్రమా' నక్తమేతి॥ 10

264 తత్త్వా' యామి బ్రహ్మ'ణా వంద'మాన స్తదా శా'స్తే
యజ'మానో హవిర్భిః।
అహే'డమానో వరుణేహ బోధ్యురు'శంస
మాన ఆయుః ప్రమో'షీః॥ 11

జలములకు ప్రభువైన ఓ సవితృదేవ (సూర్యదేవ!) రక్షక! మా యుచితమైన భాగమును ఇపుడు యాచించుచుంటిమి. 3

ఏ భాగము సత్యమై భజనీయమై ప్రశంసింపదగినదై యున్నదో అది నిందింపఁబడక పూర్వము నీ హస్తమువందు నేనుంచెదను. 4

భగదేవుని భక్తుడవై నీ యొక్క రక్షణచే ధన ప్రాప్తికై పైకి పోదును. 5

నీ క్షత్రశక్తిని సహనశక్తిని నీ కోపమును ఈ పక్షులుగాని ఎల్లపుడు ప్రవహించెడి నదులు వాయువునుగాని నిన్నుదాటి వెళ్ళలేవు. 6

ఆ రాజు వరుణుడు ఆధారము లేని యాకాశమందు కోరదగిన జీవన తేజముయొక్క సంఘాతమును ధరించి యున్నాడు. అతడు పూతుడు, దక్షుడు తేజస్సులు క్రిందికి పోవుచున్నవి. వీనికి పైని మూలముగలదు. దాని అంశువులు క్రిందనే యుండుగాక. 7

రాజు వరుణుడు సూర్యుని అనుసరించుటకు శక్యముగాని కిరణములును శత్రువుల మదమువణచుటకై యున్నవి. అట్లు వరుణుడు చేసెను. 8

రాజ! వరుణ! నీదరి వేనవేలు వైద్యులున్నారు. నీకు గొప్ప గంభీర స్తుతి అగుగాక. మృత్యుదేవతను దూరముగ పలాయనమువేసి బాధించు మమ్ము చేరనీకమా పాపమును వశింపజేయుము. 9

ఇవిగో నక్షత్రములు పైనున్నవి కనిపించుచున్నవి. పగలు ఎక్కడకో వెళ్ళును. అవి బాధింపవు వరుణుని కర్మలు విశేషముగ ప్రకాశించుచున్నవి. చంద్రుడు రాత్రి వచ్చును. 10

నేను బ్రహ్మ మంత్రములచే నమస్కరించి నిన్ను యాచించుచున్నాను. యజమానుడు హవిస్సులిచ్చెను నిర్లక్ష్యము చేయకు. ఓరు స్తోత్రము గలవాడా! మా యాయువును తీయకయ్య! 11

265 తదిన్నక్తం తద్దివా, మహ్యా' మాహుస్తదయంకేతో'
హృద ఆవి చ'ష్టే।
శునః శేఫో యమహ్వా' ద్గృభీతః సో అస్మాన్రాజా, వరు'ణోము
మోక్తు॥ 12

266 శునః శేఫో, హ్యహ్వా'ద్గృభీతస్త్రి, ష్వా'దిత్యం ద్రు'పదేషు' బద్ధః।
అవై'నం, రాజా,వరు'ణః ససృ జ్యాద్విద్వా' అద'బ్ధో,
విము'మోక్తు పాశా'న్॥ 13

267 అవ'తే,హేళో'వరుణ, నమో'భిర'వ యజ్ఞేభి'రీమహే హ,విర్భి'ః.
క్షయ'న్మ,స్మభ్య' మసుర ప్రచేతా, రాజ,న్నేనా'ంసి
శిశ్రథః కృ,తాని'। 14

268 ఉదు'త్త,మం వ'రుణ, పాశ'మ,స్మదవా'ధ,మం
విము'ధ్య,మం శ్రథాయ।
అథావ,యమా'దిత్య వ్రతే తవానా'గసో, అది'తయే స్యామ॥ 15

ఇతి

చతుర్వింశః సూక్తః

— () —

అథ

పంచవింశతి సూక్తః

శునశ్శేఫః ఋషిః వరుణో దేవతా గాయత్రీ ఛందః

269 యచ్చిద్ధి, తే విశో' యథా, ప్రదే'వ వరుణ వ్రతమ్।
మినీ, మసి, ద్యవి' ద్యవి॥ 1

270 మానో' వధాయ' హత్నవే' జిహీళానస్య'రీరథః।
మాహృ'ణానస్య' మన్యవే'॥ 2

271 విమృ'ళీకాయ' తే,మనో' రథీరశ్వం న సంది'తమ్।
గీర్భిర్వ'రుణ సీమహి॥ 3

272 పరా హిమే విమన్యవః పతంతి వస్య ఇష్టయే।
వయో నవస్తీ రుషః। 4

273 క్షత్రం శ్రియం నరమా వరుణం కరామహే।
మృళీకాయోరుచక్షసమ్॥ 5

274 తదిత్సమానమాశాతే వేనంతా న ప్రయుచ్ఛతః।
ధృతవ్రతాయ దాశుషే॥ 6

275 వేదా యోవీనాం పదమంతరిక్షేణ పతతామ్।
వేదనావః సముద్రియః॥ 7

276 వేదమాసో ధృతవ్రతో ద్వాదశ ప్రజావతః।
వేదాయ ఉపజాయతే॥ 8

277 వేదవాతస్య వర్తనిముర్వీ పృథ్వస్య బృహతః।
వేదాయే అధ్యాసతే। 9

278 నిషసాద ధృతవ్రతో వరుణః పస్త్యాసు।
సామ్రాజ్యాయ సుక్రతుః। 10

279 అతో విశ్వాన్యద్భుతా చికిత్వా అభి పశ్యతి।
కృతాని యా చ కర్త్వా। 11

280 ననో విశ్వా సుక్రతు రాదిత్యః సుపథా కరత్।
ప్రణ ఆయూంషి తారిషత్। 12

281 బిభ్రద్ద్రాపిం హిరణ్యయం వరుణో వస్త్ర నిర్ణిజమ్।
పరిస్పశో నిషేదిరే। 13

282 నయుందిప్సంతి మిత్రవో వరుణో జనానామ్।
నదేవ మభిమాతయః॥ 14

వసుప్రాప్తికై మాచిత్తవృత్తులు ఆకాశమున పక్షులవలె పైపైకి వెళ్ళుచున్నవి. 4

ఎప్పుడు క్షత్రసంపదగల నాయకుని వరుణుని మాఅపరాధములను క్షమింపఁ జేసికొనుటద్వారా సుఖముకై శాంతపఱచు కొందుమో. 5

ఆ యా జ్యోతితోనే సమానముగా వ్యాపించుచున్న కోరిక కలిగి వ్రతము ధరించి, దేవులకు భాగముఇచ్చు నాకయి మిత్రావరుణులు ఎప్పుడును ఉపేక్ష చూపరు. 6

ఎవడు ఆకాశమున నెగురుపక్షులస్థానమెఱుఁగునో అతఁడు సముద్రము నందున్న వరుణుడు సముద్రమునఁగల నావసంగతి ఎఱుఁగును 7

ఎవడు వ్రతము ధరించినవాడై ఉత్పత్తిగల పన్నెండునెలలను ఎఱుఁగునో అతడు పైనిని కూడ ఎక్కువగా ఎఱుంగును. 8

విస్తృతముగానున్న గొప్పగాలి సంగతి ఎవడెఱుఁగునో అతడు పైనున్న దేవుల సంగతి ఎఱుఁగును. 9

వ్రతము దాల్చిన వరుణుఁడు సామ్రాజ్యమునకై విజ్ఞుఁడై దైవీ శక్తులనన్నిటిని ధరించి కూర్చుండెను. 10

విశ్వములోని అద్భుత శక్తుల నెఱిఁగిన వరుణుఁడు ఏవేవి కర్తవ్యములున్నవో వానినన్నింటిని ఎఱుఁగును. 11

సర్వదినములందు సత్కర్మ కలవాడై మమ్ముసన్మార్గులనుగాఁ జేసి మాయాయువును వర్ధిలఁ జేయుగాక, 12

బంగారు కవచము ధరించిన వరుణుడు తన నిజ స్వరూపమును కప్పుకొనుచున్నాఁడు. అపుడు బంగారు కవచ కిరణములు వ్యాపించెను. 13

ఆ వరుణుని జంపగోరువారైనను జంపలేరు. ద్రోహులును జంపలేరు. ఆ వరుణుని పాపములు స్పృశింపలేవు. 14

283 ఉ॒తయో॑ మానుషే॒ష్వా యశ॑శ్చ్రా॒కే అస్మా॒న్యా।
అ॒స్మాక॑ ముద॒రేష్వా॑॥ 15

284 పరా॑మే॒ శంతి ధీ॒తయో॒ గావో॒ న గవ్యూ॑తీరను॑।
ఇచ్ఛంతీ రురుచక్షసమ్॥ 16

285 సంను వో॑చావహై॒ పున॒ర్యతో॑మే॒ మధ్వా భృ॑తమ్।
హోతే॑ న క్షద॑సే ప్రి॒యమ్॥ 17

286 దర్శ॒మను విశ్వద॑ర్శత॒ం దర్శం॒ రథ॒ మధి॒క్షమి॑।
ఏ॒తా జు॑షతమే॒ గిర॑ః॥ 18

287 ఇ॒మంమే॑ వరుణ శ్రుధీ॒ హవ॑మ॒ద్యాచ॑ మృళయ।
త్వామ॑ వస్యురా చ॑కే॥ 19

288 త్వం విశ్వ॑స్య మేధిర ది॒వశ్చ॒ గ్మశ్చ॑ రాజసి।
సయా మ॑ని॒ ప్రతి॑ శ్రుధి॥ 20

289 ఉదు॑త్త॒మం ముముగ్ధి నో॒ వి పాశ॑ం మధ్య॒మంచృ॑త।
అవా॑ధమాని॑ జీ॒వసే॑॥ 21

ఇతి

పంచ వింశః సూక్తః

— () —

అథ షడ్వింశః సూక్తః 1

శునశ్శేపః ఋషిః అగ్నిర్దేవతా గాయత్రీ ఛందః

290 వసి॑ష్వా॒ హి మియేధ్య॒ వస్త్రా॑ణ్యూర్జాంపతే।
సేమం నో అధ్వ॒రం య॑॥

మఱియు ఎవడు మనుష్యులలో కీర్తిని పూర్తిగాఁ జేసెనో అతడు ఋషులమైన మాకు ప్రతిష్ఠ కూర్చెను. 15

ఉరునేత్రములు గల వరుణుని గోరుచు నా బుద్ధులు గోశాలకు గోవుల వలె చాల దూరముగా వెళ్ళుచున్నవి. 16

మనమింక పరస్పరము ప్రీతితో సంభాషించుకొందము. నేను మధువును తెచ్చితిని. వేగముగా దానిని త్రావుము. 17

విశ్వదర్శనుడైన వరుణుని వానిరథమును భూమ్యాకాశములందు చూచితిని అతడు నావాక్కుల స్తుతులను వినెను. 18

వరుణ! నా యీవిన్నపము వినుము, నాఆహ్వానమును విని నన్ను సుఖ పెట్టుము. నీకై నేను రక్షణకు ఆక్రోశించితిని, 19

నీవు విశ్వములో భూమ్యాకాశములందు ప్రకాశించుచున్నావు. ఈ ప్రయాణసమయములో నీవు మామాటలు వినుము. 20

ఓ వరుణ! నీవు పైనున్న పాశముల విప్పివిడిపింపుము, మధ్య లోకపాశములను తెగగొట్టి వేయుము నేనుజీవించుటకై ఇందుగల పాశముల త్రెంపివేయుము. 21

ఇది

ఇరువదైదవ సూక్తము

ఇంక ఇరువదాఱవ సూక్తము.

శునస్సేపుడు ఋషి అగ్నిదేవత గాయత్రి ఛందస్సు.

ఓప్రభూ! యజ్ఞమునకుఁదగిన వస్త్రములను ధరింపుము. ఇక్కడ వసింపుము. నీవు ఈ యజ్ఞమును యజింపుము.

291 నినో॑ హోతా॒ వ॑రేణ్యః॒ సదా॑ యవిష్ఠ॒ మన్మ॑భిః ।
అగ్నే॑ దివి॒త్మతా॑ వచః॑ ॥ 2

292 ఆహిష్మా॑ సూ॒నవే॑ పి॒తా పిర్యజ॑ త్యా॒వయే॑ ।
సఖా॒ సఖ్యే॒ వరే॑ణ్యః ॥ 3

293 అనో॑ భ॒ర్తా రి॒శాద॑సో॒ వరు॑ణో మి॒త్రో అ॑র্য॒మా ।
సీదం॑తు॒ మ మ॑ యోయథా ॥ 4

294 పూర్వ్య॑ హోతర॒స్య నో॒ మద॑స్వ వ॒ఖ్యస్య॑ చ ।
ఇ॒మా ఉ॒ షు శ్రు॑ధీ॒ గిర॑ః ॥ 5

295 యచ్చిద్ధి శశ్వ॑త్తా॒ తనా॑ దే॒వం దే॑వం॒ యజా॑మహే ।
త్వే ఇ॒ద్ధూ॑యతే హ॒విః ॥ 6

296 ప్రి॒యోనో॑ అస్తు విశ్వతి॒ర్హోతా॑ మం॒ద్రో వరే॑ణ్యః ।
ప్రి॒యాః స్వర్నరో॑ వయమ్ ॥ 7

297 స్వ॒గ్నయో॒ హి వార్య॑ం దే॒వా సో॑ద ధి॒రే చ॑ నః ।
స్వ॒గ్నయో॑ మనామహే ॥ 8

298 అథా॑ న॑ ఉభయే॑షా॒ మృ॑త॒ మర్త్యా॑నామ్ ।
మి॒థః సంతు॒ ప్రశ॑స్తయః ॥ 9

299 విశ్వే॑భి॒ రి॒మలయ॒జ్ఞమి॒దంవచః॑ ।
చనో॑ ధాః సహసోయహో ॥ 10

ఇతి

షడ్వింశః సూక్తః

—()—

అగ్నీ! నీవు వరేణ్యుఁడవు సదా యువకుఁడవు. అగ్నీ! మనవములు చేయుటచే దీప్తిగల వాక్కులవల్ల సంతసించి కూర్చుండుము. 2

కొడుకుకై తండ్రి యజించును. అప్తునికై బంధువు యజించును. సఖునికై సఖుడు యజించును. నీవును నాకై యజింపుము. 3

హింసకులను భక్షించుచు వరుణుడు సూర్యుడు అర్యముడు వచ్చి మానవుల వలె మా దర్భాసనమునఁ గూర్చుందురు గాక. 4

ఇంతకు పూర్వము పుట్టిన ఓ హోతా! ఈ యజ్ఞ సిద్ధికై మమ్ము సంతోష పెట్టుము. సఖుడవై నా స్తుతి వాక్యములను వినుము. 5

శాశ్వత యజనము ద్వారా ప్రతి దేవుని యజింతుము. అయినను నీయందె హవిస్సు హోమము చేయబడుచున్నది. 6

నీవు ప్రియుడవు విశ్వనాథుఁడవు ఆహ్వానించువాఁడవు సంతసించువాఁడవును. మేమో శుభమైన యగ్ని మంత్రములు కలవారము. 7

శుభమైన యగ్ని గల దేవతలు ఎందుకు ఇష్టములు ఇచ్చెదరో అందుకే మేమును శుభమైన యగ్ని కలవారమై స్తుతింతుము. 8

ఓ అమృత స్వరూపుడా! నీకును మానవులమైన మాకును పరస్పరము ప్రశంసలు సర్వదా కలుగును గాక. 9

ఓ అగ్నీ! సర్వ విధములైన యగ్నులతోను ఈ యజ్ఞమును చూచి మా స్తుతులు విని మాకు సుఖము గూర్చుము. 10

ఇది

ఇర్వది యాఱవ సూక్తము.

—()—

అథ సప్తవింశః సూక్తః

శునశ్శేపః ఋషిః అగ్నిర్దేవతా 1-12, విశ్వేదేవులు 13, 1-12 గాయత్రీ ఛందః, 13-త్రిష్టుప్.

300 అశ్వ॑ంన త్వా వార'వంతం వ॑ందధ్యా' అ॑గ్నిం నమో'భిః।
స॑మ్రాజ'ంత మధ్వ॑రాణామ్॥ 1

301 సఘా' నః సూ॑నుః శవ'సా పృ॑థు ప్ర'గ్రామా సుశేవ'ః।
మీ॑ఢ్వా అ॑స్మాక'ం బభూయాత్॥ 2

302 సనో'దూ॑రాచ్చా॑సాచ్చ॑ ని మర్త్యా' దఘా॑యోః।
పా॑హి సద॑ మిద్విశ్వాయుః॥ 3

303 ఇ॑మమూ॑షు త్వమ॑స్మాక'ం స॑నిం గా'య॑త్రం నవ్యా'ంసమ్।
అగ్నే' దే॑వేషు॑ ప్రవో'చః॥ 4

304 అనో'భజ వ॑రమేష్వా వాజే'షు మ॑ధ్యమేషు'।
శిక్షా॑ వస్వో॑ అంత'మస్య॥ 5

305 విభ॑క్తాసి' చిత్రభానో॑ సింధో'రూ॑ర్మా ఉ'పాక॑ ఆ।
సద్యో॑దా॑ తుషే' క్షరసి॥ 6

306 యమ'గ్నే పృ॑త్సు మర్త్యమవా॑ వాజే'షు యంజు॑నాః।
స యంతా॑ శశ్వ'తీ॑ రిషః'॥ 7

307 న కి'రస్య సహంత్య॑ వర్యే॑తా కయ'స్యచిత్।
వాజో' అస్తి శ్ర॑వాయ్యః'॥ 8

308 స వాజ'ం విశ్వ చ'ర్షణి॑ రర్వద్భిరస్తు తరుతా।
విప్రే'భి రస్తు॑ సనితా'॥ 9

309 జరా బోధ॑ తద్విద్విడ్ఢి విశే॑ యజ్ఞియా'య।
స్తోమ'ం రుద్రాయ॑ దృశీ'కమ్॥ 10

ఇంక

ఇరువది యేడవ సూక్తము.

శునశ్శేపుడు ఋషి. 1-12 లకు అగ్ని. 13 విశ్వేదేవులు. 1-12 గాయత్రి. 13- త్రిష్టుపు ఛందస్సు.

జ్వాల అనెడి తోకయున్న గుఱ్ఱమువలె నుండి యజ్ఞములకు సమాప్తిపై దోమలవంటి యజ్ఞ శత్రువులను దోలుచున్న నీకు అగ్నీ నమస్కారాలు. 1

ఆ యగ్ని మాకు సుతుడువలె నుండి దీవించు శక్తిచే వేగవంతుడయి మాకు కోరికలను వర్షించు చుండుఁగాక. 2

విశ్వాయువయిన ఓ అగ్నీ! దగ్గరనుండి దూరమునుండి పాపమైన యాయువు గల మర్త్యునుండి మమ్ము ఎల్లప్పుడును గాపాడుము. 3

ఓ అగ్నీ! గాయత్రీ ఛందస్సుతో గూడియున్న కొత్త కొత్తదైన ఈ దాన యజ్ఞమును గూర్చి దేవుల దగ్గర చెప్పుము. 4

ఓ అగ్నీ ఊర్ధ్వ లోకములందు తేజోబలాదులు గల మధ్య లోకములందు దగ్గఱనున్న అంతరిక్షమందు గల సంపదలు మాకు ఉండునట్లు శాసింపుము. 5

చిత్రభానూ! అగ్నీ! విభజించి ఇచ్చువాడవు. నదుల తరంగములందు జలములను పలె వెంటనే హవిస్సులు ఇచ్చు యజమానుని కిష్టములు వర్షింతువు. 6

అగ్ని సేనలందు ఎవనిని ప్రేరేతువో ఏ మర్త్యుని రక్షింతువో వాడు చాల కోర్కెలను నియమించుటకు శక్తి గలవాడు. 7

అగ్నీ! శత్రువులను శమింప జేయువాఁడవు. నిన్నెవరును అక్రమింపలేరు. నిన్ను జేరు వీనికి ఖ్యాతిని సంపదను ఇచ్చెదవు. 8

ఆ యగ్ని విశ్వమును జూచువాఁడు. ప్రౌఢబల రూపమైన గుఱ్ఱములతో దాటించుఁగాక. మేధావుల ద్వారా సంపదలు విభజించు వాఁడగుగాక. 9

స్తుతి జ్ఞానము గల అగ్నీ! ఆ చోటునఁ జేరి జన క్షేమము కొఱకు యజ్ఞార్హుడును ఉగ్రుడునగు వానికి ఈ స్తోమ మంత్రము లిష్టమగును. 10

310 న నో' మ,హ అ'నిమా,నో ధూ,మకే'తుః పురుశ్చ,ంద్రః।
ధి,యేవా జా'య హిన్వతు॥ 11

311 సరే,వా ఇ'వ,విశ్వతి,ర్దైవ్య'ః కే,తుః శృ'ణోతునః।
ఉక్థై రగ్నిర్బృహద్భానుః॥ 12

312 నమో మహద్భ్యో నమో అర్భకేభ్యో నమోయువభ్యో నమః ఆశినేభ్య
యజా'మ దే,వాన్యది' శ,క్నవామ, మాజ్యా యునః శంస
మానృక్షి దేవాః॥ 13

ఇతి సప్తవింశః సూక్తః

— () —

అథ అష్టావింశ సూక్తః

శునశ్శేపః ఋషిః 1 4 ఇంద్రో దేవతా 5–6 ఉలూఖలః 7–8 ఉలూఖల
ముసలాని హరిశ్చంద్రః అధిషవణ చర్మసోపేషు క్షేప్యేకః 1–6 అనుష్టుప్
ఛందః 7–8 గాయత్రి।

313 యత్ర గ్రావా' పృథుబు'ధ్న ఊర్ధ్వో భవ'తి సోతవే।
ఉలూఖలసుతానా' మవేదిందర్జ'ల్గులః॥ 1

314 యత, ద్వావి'వ జ,ఘనా' ధిషవ,ణ్యా' కృ,తా।
ఉ,లూఖ'ల సుతానా,మవేది'ంద్ర జల్గులః॥ 2

315 యత్ర, నార్య'పచ్య,వ ము'పచ్య,వంచ, శిక్ష'తే।
ఉ,లూఖ' సుతానా, మవేది'ంద్ర జల్గులః॥ 3

316 యత్ర, మంథా' విబ,ధ్నతే' ర,శ్మీన్యమి'తవా ఇ'వ।
ఉలూఖల సుతానామవేదింద్ర జల్గులః॥ 4

ఆ యగ్ని! మాకు గొప్పవాఁడు. ఇంతవాఁడు అని చెప్పరానివాఁడు. ధూమము ధ్వజముగాఁ గలవాఁడు. బహుదీప్తి గలవాఁడు. అతడు మమ్ము బల ప్రజ్ఞలకు పేరేచుగాక. 11

అతఁడు ధనికుని వలె నుండి ప్రజావతియై మహాకాంతి కలవాడు. దివ్య కేతువు గలవాఁడు. అతఁడు మా స్తోత్రములచే ప్రీతుడై విను గాక. 12

దేవతలార! గొప్పవారికి నమస్కారము, అర్భకులకు నమస్కారము, యువకులకు నమస్కారము. దేవతలను గూర్చి యజింతుము. శక్తి యున్నచో పెద్దల స్తుతులనుండి విడముగాక. 13

ఇది

ఇరువది యేడవ సూక్తము.

— () —

ఇంక ఇరువది యెనిమిదవ సూక్తము.

భరద్వాజుడు ఋషి. 1-4 లకు ఇంద్రుఁడు దేవత. 5-6 లకు ఓలు దేవత. 7-8 లకు రోకళ్ళు దేవత. 9 కి హరిశ్చంద్రుడు ఆయి చర్మ సోములలో ఒకడు.

ఇంద్రా! ఈ యాగకర్మలో రసము తీయుటకై ఎత్తబడిన ఆయిచే నలగఁ గొట్టబడి తీయబడిన రసమును గడగడ త్రాగుము. 1

ఇంద్ర! ఎక్కడ రెండు పిఱుఁదుల వలె రసము తీయు రెండు ఆతి పలకలున్నవో అక్కడ ఓలిక్రింద ఉండి ఆ రసమును గడగడ త్రావుము. 2

ఇంద్రా! ఎక్కడ పత్నులకు రాకపోకలను నేర్పుదురో అక్కడ ఆతి క్రింద ఉండి ఆ రసమును గడగడ త్రాగుము. 3

ఇంద్ర! ఎక్కడ వడ్గాలతో గుఱ్ఱములను గట్టినట్లు కవ్వములను గట్టిరో అక్కడ క్రింద ఉండి ఆ రసమును గడగడ త్రావుము. 4

317 యచ్ఛిద్ధి త్వం గృ'హే గృహ, ఉలూ'ఖలక యుజ్యసే'।
హ' ద్యు,మ త్త'మం వద,జరు'తా మివ దుందు,భిః॥ 5

318 ఉత' స్మ'తే వనస్పతే, వాతో, వి వా,త్యగ్ర,మిత్।
అధో, ఇంద్రా'య పాత'వే సు,మ సోమ' ములూఖల॥ 6

319 ఆ,య,జేవా' జ,సా త'మా, తాహు'చ్చా వి'జర్భృ,తః।
హరీ' ఇ,వాం ధా'ంసి బప్సతా॥ 7

320 తాతో' అ,ద్య వ'నస్పతీ ఋ,ష్వా వృ,ష్వేభి'ః సోతృభిః।
ఇంద్రా'య, మధు' మత్సతమ్॥ 8

321 ఉచ్ఛి,ష్టం, చ,మ్వో'ర్భర, సోమం ప,విత్ర, ఆసృ'జ।
నిధే'హి, గోరధి' త్వ'చి॥ 9

ఇతి అష్టవింశః సూక్తః

— () —

అథ ఏకోనత్రింశః సూక్తః

శునశ్శేపః ఋషిః ఇంద్రో దేవతా పంక్తిశ్ఛందః

యచ్ఛి,ద్ధి స'త్య సోమపా అనాశ,స్తా ఇ'వ,న్మసి'
322 ఆతూ'న ఇంద్రశం సయ, గోష్వశ్వే'షు।
శు,భ్రిషు' సహస్రి'షు తువీ మఘ॥ 1

323 శిప్రి'న్వాజానాం పతే, శచీ'వ స్త వ'దంనసా। ఆతూన' ఇంద్ర
శంసయ, గోష్వశ్వే షు శుభ్రిషు సహస్రిషు తువీమఘ॥ 2

324 ని ష్వా'పయా మిషూ,దృశా' సస్తామబుధ్య మానే। ఆతూన'
ఇంద్ర శంసయ, గోష్వశ్వే'షు శుభ్రి,షు సహస్రిషు తువీమఘ॥ 3

ఓ ఓలా! నిన్ను మాత్రము ఎప్పుడును ఇంటిలోనే పనికి అప్పగింతురు. ఇక్కడ పైకి ఎక్కువగా వీరుల దుందుభివలెఁ ధ్వని చేయుము. 5

ఓ వనస్పతీ! ఓ ఓలా! నీకు ముందుగా గాలి ఎక్కువగా వీచుచున్నది. ఇంద్రుడు త్రాగుటకై రసమును పిండుము. 6

యజ్ఞ సాధనములైన ఓలును రోకళ్ళును అతి శక్తితో బాగుగా తిండి తిన్న గుఱ్ఱముల వలె పైకి క్రిందకు ఎగురుచున్నవి. 7

చెట్టు కఱ్ఱలతో తయారైన కవ్వములు శ్రేష్ఠమైనవి. అవి శ్రేష్ఠులైన స్తోతలతోడ నుండుఁగాక. అవి ఇంద్రునికై సోమమును తీయుగాక. 8

త్రాగగా మిగిలిన సోమ రసమును చమస పాత్రలలో నుంచుము. మిగిలినది పవిత్రపఱచు గోవులపైని గూడ నుంచుము. 9

ఇది ఇరువదెనిమిదవ సూక్తము.

—()—

ఇంక ఇరువది తొమ్మిదవ సూక్తము.

శునశ్శేపుడు ఋషి. ఇంద్రుఁడు దేవత. పంక్తి ఛందస్సు.

ఇంద్రా! సోమపాయీ! సత్యస్వరూప! మేము ప్రశస్తులము కాకపోయినను బహు ధనిక! ఇపుడు వేనవేలు గుఱ్ఱములలోను ఆవులలోను మంచివి మాకిమ్ము. 1

సుముఖ! సమృద్ధిపతీ! శక్తుడా! నీ దృష్టి శ్రేష్ఠమైనది. ధనిక మాకు వేనవేలు గుఱ్ఱములలోను ఆవులలోను మంచివి మాకిమ్ము. 2

కనబడు రాత్రి పనళ్ళు నిద్రించుఁగాక. మెల్కువలో సర్వ ప్రపంచము శాంతముగా నుండుఁగాక. మాకు వేనవేలు గుఱ్ఱములలోను ఆవులలోను మంచివి మాకిమ్ము. 3

325 స నంతు త్యా అరా'తయో, బోధ'ంతు శూరరా తయ'ఆతూన'
ఇంద శంసయ, గోష్వశ్వే'షు శుభ్రిషు' సహస్రే'షు తువీ మఘ॥ 4

326 స'మింద్ర గర్దభం మృ'ణను వంత'ం పా పయా'ముయా।
ఆతూన' 5

327 పతా'తి కుండృ డాచ్యా దూ రంవాతో, వనా, దధి'।
ఆతూన 6

328 స'ర్వం పరిక్రోశం జ'హి జంభయాకృకదాశ్వ'మ్।
ఆతూన 7

ఇతి ఏకోన త్రింశః సూక్తః

— ० —

అథ త్రింశః సూక్తః

శునశ్శేపః ఋషి. 1-16 ఇంద్రో దేవతా. 17-19 అశ్వినౌ. 20-22 ఉషసః. 16-త్రిష్టుప్. శేషం-గాయత్రీ ఛందః.

329 అవ, ఇంద్ర,ం క్రి' విం యథా వాజ,యంత'ః శ,తక్ర'తుమ్।
మంహి'ష్ఠం సించ, ఇందు'భి ॥ 1

330 శ,తంవా, యః శుచీ'నాం స,హస్ర'ంవా సమా' శిరామ్।
ఏదు' నిమ్నం నదీ'యతే॥ 2

331 వం యన్మదా'య శుష్మిణ' ఏనాహ్య, స్యోదరే'।
స,ముద్రోవ వ్యచో'ద,దే॥ 3

332 అ,యము'తే, సమ'తసి కపో,త' ఇవ గర్భధిమ్।
వచ,స్త చ్చి'న్న ఓహసే॥ 4

శూర! లోభులు నిద్రించుచు గాక. దరిద్రదాతలు నేల్కొందురు గాక. వేనవేలు గుఱ్ఱములలో ఆవులలో మంచివి మాకిమ్ము.

ఇంద్ర! అజ్ఞుడై స్తుతించు ఈ గర్భభము వంటివానిని పాపమైన వాక్కుతో స్తుతించువానిని చంపుము. వేనవేలు గుఱ్ఱములలో ఆవులలో మంచివి మాకిమ్ము.

చక్రగతితో ఈ తుపానుగాలి దూరముగా పోవుగాక. వేనవేలు గుఱ్ఱములలో ఆవులలో మంచివి మాకిమ్ము. 6

హింసించి ఆక్రోశించి ఇచ్చు దాతను జంపుము. వేనవేలు గుఱ్ఱములలో ఆవులలో మంచివి మాకిమ్ము. 7

ఇది ఇరువది తొమ్మిదవ సూక్తము.

—()—

ఇంక ముప్పదవ సూక్తము.

శునశ్శేపుడు ఋషి. 1-16 ఇంద్రుడు దేవత. 17-19 లకు అశ్వినులు. 20-22 లకు ఉషస్సులు. 16 త్రిష్టుప్పు. తక్కినవి గాయత్రి ఛందస్సులు.

దేవులారా! వృద్ధిని కోరుచు మేము గొప్ప యింద్రుని బావిని వలె స్తోత్రములతో ముంచెదము.

ఏ యిందుడు త్రాగిన నిందుపాలు శుచియైన సోమరసములు వేలుగా పొందెనో ఆ యిందుని మా రసాలు పల్లములో నీరువలె పొందుచున్నవి. 2

ఏ సోమరసము ఇందుని సంతోషమునకు బలమునకు అగుచున్నదో ఆ రసము ఇంద్రుని పొట్టను సముద్రమును జలమువలె నింపుచున్నది. 1

గర్భశక్తిని పావురమువలె ఈ సోమరసముల చేతను ఓ యింద్ర! నీ హృదయము నిండిపోవుచున్నట్లు మా స్తుతి నిన్ను పొందుచున్నది. 4

333 స్తోత్రం రాధానాం పతే, గిర్వాహో వీరయస్య తే।
విభూతిరస్తు సూనృతా। 5

334 ఊర్ధ్వస్తిష్ఠాన ఊతయే, స్మిన్వాజే శతక్రతో।
సమన్యేషు బ్రవావహై॥ 6

335 యోగేయోగే తవస్తరం వాజేవాజే హవామహే।
సఖాయ ఇంద్రమూతయే॥ 7

336 ఆఘా గమద్యది శ్రవత్సహస్రిణి భిరూతిభిః।
వాజేభి రుపనో హవమ్॥ 8

337 అనుప్రత్నస్యౌకసో హుమే తోతా విపశ్చితం నరమ్।
యంతే పూర్వం పితాహువే॥ 9

338 తం త్వా వయం విశ్వవారాస్మహే పురుహూతా।
సఖేవ సోజరి తృభ్యః॥ 10

339 అస్మాకం శిప్రిణీనాం సోమపాః సోమపావ్నామ్।
సఖే వజ్రివస్సఖీనామ్॥ 11

340 తథా తదస్తు సోమపాః సఖే వజ్రిన్ తథా కృణు।
యథా త ఉశ్మసీష్టయే॥ 12

341 దేవతా నః సధమాద ఇంద్రే సంతువిజాతాః।
క్షుమంతో యాభిర్మదేమ॥ 13

342 ఆఘత్వా వాన్మనాప్త స్తోతృభ్యో ధృష్ణవియానః।
ఋణో రక్షన్న చక్రిః॥ 14

343 ఆయద్దువః శతక్రతవా కామం జరితృణామ్।
ఋణోరక్షం న శచీభిః॥ 15

ధనపతీ! వాక్కుల స్తుతులను వహించు ఇంద్రా! ఈ మా స్తుతి సర్వ విభూతిగా నగుఁగాక. 5

మా యభివృద్ధిలోను నీవు ఉన్నతుడవయి మా వృద్ధికై యుండుము. ఇతర విషయము లందును మనము సంభాషించుకొందము. 6

నీ సంబంధము అయినప్పుడెల్లను ప్రతి సమృద్ధియందును ఇంద్ర! నిన్ను సఖునిగా మా రక్షణకై ఆహ్వానించుచున్నాము. 7

ఇంద్ర! పేలకొలది సంపదలతో నీవు మా యాహ్వానము ఏని రమ్ము. ఎవనిని పితామహుడు ఆహ్వానించెనో అట్టి యిందుని ఇతర యాగములకు పెళ్ళు ఇందుని ఆ ఇంద్రుని ఆహ్వానించుచున్నాను. 8

విశ్వముచే వరింపదగిన నిన్ను అట్టి నిన్ను పురుహూతా! ఇంద్ర! సఖునివలె స్తోతలకై ఆహ్వానించుచున్నాను. 10

శుభమైన దవడలు గలిగి సోమమును త్రాగు సఖులమైన మాకు సఖుడవు. సోమపాయీ! వజ్రీ! ఎప్పుడును నిన్ను ప్రార్థించుచున్నాము. 11

వజ్రము ధరించిన సఖుడా ఇంద్ర! యజ్ఞము కోసము నిన్ను ఎట్లు కోరుచున్నామో అట్లే నీవు సోమము త్రాగుటకు రమ్ము. 12

మాకు సంపదలు కలుగుఁగాక ఇందుని మంచి బుద్ధులు కలుగుగాక. సంపదలును గల్గుఁగాక వానిచే మేమును అన్నవంతులమయ్యెదము గాక. 13

బండి యిరుసు చక్రములకు శక్తినిచ్చునటులు నీవు నమ్మదగిన వాడవు అట్లే మాచే గోరబడి మాకును గోర్కెలిచ్చెదవు. 14

శతక్రతూ! నీ పరిశ్రమ రూపకర్మను స్తోతలకు ఇచ్చెదవు. నీవు బండి యిర్సువలె స్తోతలకు శక్తులను గూర్చెదవు. 15

344 శశ్వదింద్ర: పోప్రు' దద్భిర్జిగాయ, నాన'దద్భి: శాశ్వ'సద్భిర్ధనానిః
సనో' హిరణ్య రథం దసనా' వాస్తనః
సనితాసనయే, నేదాత్॥ 16

345 అశ్వినా, వశ్వావత్యేషా యాతం శవీ'రయా।
నేమ'ద్దస్రా, హిర'ణ్యవత్॥ 17

346 సమాన యో'జనో' హి వాం రథో' దస్రావ' మర్త్య:।
సముద్రే అశ్వినే య'తే॥ 18

347 సృ'ఘ్వాన్యస్య మూర్ధని' చక్రం రథ'స్యయే మధు'।
పరివ్వా మన్వదీ' యతే॥ 19

348 కస్త' ఉష: కధప్రియే భుజేమ'ర్తో అమర్త్యే।
కస్మ'క్షసే విభావరి॥ 20

349 వయం హితే, అయన్మహ్యాన్తా, దావ'రాకాత్।
అశ్వే, నచి'త్రే అరుషి॥ 21

350 త్వష్ట్రేవి రాగహి వాజేభి ర్దుహితర్దివ:।
అస్మేరయిం నిధారయ॥ 22

ఇతి షష్ఠోఽనువాక:
త్రింశ: సూక్త:
— () —

అథ సప్తమోఽనువాక:
31: ఏకత్రింశ: సూక్త:

అంగిరసపుత్రో హిరణ్యస్తూపో ఋషి: అగ్నిర్దేవతా 8-17, 18 త్రిష్టుప్: ఛందః శేషా: జగత్య:॥

351 త్వమ'గ్నేవ్రిధ, వో అంగిరా, ఋషి'ర్దేవో
దేవానా' మభవ: శివ: సఖా'।
తవ' వ్రతే కవయో' విద్మ'నాపసో ఽజా'యంత
మ'రుతో' భ్రాజ' దృష్టయ:॥ 1

మాటిమాటికి సకిలించు గుఱ్ఱములతో నీవు జయించితివి. మరిమరి ధ్వనించు గుఱ్ఱములతో మాకు దాత లాభములకై ధనములిచ్చెను. 16

అశ్వినీ దేవులార! అశ్వసమాన ప్రేరణతో త్వరగా రండు. కర్మలను ప్రేరేపించు మీ రాక మాకు జ్ఞానబలము తేజస్సులియ్యగలదగు గాక. 17

అశ్వినులార! మీ రథము చక్కగ గట్టఁబడినది. నాశము కొలత అంతములేని ఆకాశమున (సముద్రమున) తిరుగుచున్నది. 18

కొట్టరాని పర్వతముపైని మీ రథ చక్రమొక్కటి నియమింపబడినది. రెండవ చక్రము ఆకాశమున వెళ్ళుచున్నది. 19

ఓ ఉషా దేవీ! నీవు స్తుతిప్రియవు. మృత్యువు లేనిదానవు. ఏ నరుడు నిన్ను పొందగలఁడు. విభావతీ! నీవు మనుష్యుని రక్షించుచున్నావు. 20

ఓ ఉషాదేవీ! నీవు గుఱ్ఱమువలె భాసిల్లుచున్నావు. మేము నిన్ను దూరమునను దగ్గర కూడ ధ్యానించుచున్నాము. 21

ఓ ఉషాదేవి! నీవు దివ్య సంపదలతో రమ్ము. నీవు ద్యులోకమున నున్న ధనమును మాకై ధరింపుము. 22

6 ఇది ఆరవ అనువాకము.

30 ముప్పదవ సూక్తము.

— ౦ —

